# అకాల వర్షాలతో పంటలకు నష్టం

**-నెల వ్యవధిలోనే రెండు సార్లు అకాల వర్షాలు**
**-అత్యధికంగా వరి పైరుకే దెబ్బ**
**-వర్షాలు ఇలాగే ఉంటే నష్టం ఖాయం**



నాగారంలో నెలపాలైన వరి పంటను చూపిస్తున్న రైతు

**ధారుర్ మే1,ప్రభాతవార్త :**
ఆకస్మాత్తుగా పడిన వర్షాల వల్ల రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు.చేతికందిన పంట పొలంలో ఉంది.ఆకాశంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి.వాతావరణ శాఖ తుఫాన్ హెచ్చరికలు,ఇప్పుడు వర్షం పడితే నిండా మునిగిపోతామని రైతుల్లో ఆందోళన మొదలైంది.కొన్ని ప్రాంతాల్లో వరి కొంత దశలో ఉంది.పొలాల్లో పండిన ధాన్యలక్ష్మిని కనులారా చూసి రైతన్నలు ఆనందంలో ఉన్న నేపథ్యంలో వాతావరణశాఖ తుఫాను రానున్నదని చేసిన హెచ్చరికలతో రైతుల్లో భయాందోళన నెలకొంది.వర్షాలతో రైతులకు కంటిమీద కునుకు లేకుండా పోయింది కేవలం వర్షాలతోనే తుఫాన్ ప్రభావం చూపెడితే నష్టం తీవ్రత తగ్గే అవకాశం ఉంది.వర్షాలకు ఈదురుగాలలు కూడా తోడయితే వరి నేలకొరిగి భారీ స్థాయిలో నష్టం జరిగే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.కష్టనష్టాల కోర్చి సాగు చేసి సరిగ్గా పంట చేతికొచ్చే సమయానికి తుఫాన్ హెచ్చరికలు ఏమింటని అన్నదాతలు వాపోతున్నారు.తుఫాను గండం గట్టెక్కితే చాలని రైతులు ఇష్టదైవాలను ప్రార్థిస్తున్నారు.

**నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**
వర్షాలకు వరి నేలపాలయ్యింది.అకాల వర్సాలకు వరి,మామిడి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. నష్టబోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

-దాకముల వెంకటయ్య గౌడ్ (రైతు)

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయండి

**దోమ.మే 1 ప్రభాతవార్త :**
పంచాయతీల్లో పని చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే రెగ్యూలర్ చేయాలని దోమ మండల సర్పంచుల సంఘం అద్యక్షులు రాజిరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అబివృద్దికి పంచాయతీ కార్యదర్శులు ఎంతగానో పనిచేస్తున్నారని తెలిపారు. 2019 లోపంచాయతీ కార్యదర్శులను నియామకం చేసేటప్పుడు మూడు సంవత్సరాల ప్రోహిబిషన్ తరువాత రెగ్యూలర్‌చేస్తామని ముఖ్యమంత్రి హామి ఇచ్చారని గుర్తు చేశారు.కార్యదర్శులు దర్నాలు చేయడం వలన పంచాయతీల్లోసమస్యలు వస్తున్నాయని,సర్పంచులు సైతం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ప్రభుత్వం ఇచ్చిన మాటప్రకారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## 4న శ్రీ తిరుమలనాథ స్వామి జాతర ఉత్సవాలు

**పూడూరు, మే 1, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని రాకంచెర్ల గ్రామ శివారులో వెలసిన శ్రీ తిరుమలనాథ స్వామి (యోగానంద లక్ష్మీనర్సింహ్మా స్వామి) జాతర ఉత్సవాలు ఈ నెల 4వ తేదీ నుండి 8వతేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ జాజుల నర్సింహ్మా,సర్పంచ్ కమ్లీబాయి పెంటయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 4వతేదీ గురువారం ఉదయం 11 గంటలకు అఖండ దీపారాధన,ద్వజారోహణము,నర్సింహ్మా జయంతి,5వతేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు శ్రీ తిరుమలనాథ స్వామివారి కళ్యాణం,రాత్రి 10 గంటలకు రథోత్సవము కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.6వతేదీ శనివారం రాత్రి 10 గంటలకు దోపోత్సము,7వతేదీ ఆదివారం ఉదయం 8.30 గంటలకు సహస్ర పుష్పార్చన,8వతేదీ సోమవారం ఉదయం 10.30 గంటలకు చక్రతీర్థం కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.కళ్యాణం జరిపించు భక్తులు ముందుగా ఆలయం నందు సంప్రదించాలని,సమయానుకూలంగా భజన కార్యక్రమాలు ఉంటాయని వివరించారు.ఇట్టి కార్యక్రమాలకు భక్తులు భారీసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.శ్రీ తిరుమలనాథ స్వామి దేవస్థానం (యోగానంద లక్ష్మీనర్సింహ్మా స్వామి) ఆలయాన్ని పునర్నిర్మిస్తున్నందున భక్తులు విరివిగా విరాళములు (ధన,వస్తువుల) రూపంలో ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి



వికారాబాద్ కలెక్టరేట్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఇంచార్జీ కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ తిరుపతిరావు



మేడ్చల్ కలెక్టరేట్‌లో దరఖాస్తులు తీసుకుని మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, పాల్గొన్న డిఆర్ఓ లింగ్యానాయక్, తదితరులు

**వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో...**
**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కార దిశగా కృషి చేయడం జరుగుతుందని ఇంచార్జ్ కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో 53 దరఖాస్తులు వచ్చాయి.అర్జీదారుల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరించిన వారిలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్,డిఆర్ఓ అశోక్ కుమార్,జడ్పి సీఈఓ జానకి రెడ్డి,డిఆర్‌డిఓ కృష్ణన్‌లు ఉన్నారు.ప్రజావాణిలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామ్ రెడ్డి,శాఖ అధికారి గోపాల్,డిఎస్సీ డబ్ల్యూఓ మల్లేష్,డిటీడబ్ల్యూఓ కోటాజీ,ఎస్సీ కార్పొరేషన్ ఐడి బాబు మోజెస్,బీసిడబ్ల్యూఓ ఉపేందర్,డిఎంహెచ్ఓ పాల్వన్ కుమార్, మిషన్ భగిరథ ఇఇ బాబు,శ్రీనివాస్‌లతో ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో..**
**చేవెళ్ళ మే 1, ప్రభాతవార్త :** ప్రజావాణిలో స్వీకరించిన పిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ తిరుపతిరావు సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ తిరుపతిరావు వివిధ ప్రాంతాల నుండి ప్రజల నుండి సమస్యలను స్వీకరించారు.ఈ సందర్బంగా రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ తిరుపతిరావు మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబందిత అదికారులకు సూచించారు. స్వీకరించిన అర్జిలను నిర్లక్ష్య చేయకుండా పరిశిలించి సమస్యలను పరిష్కరించాలన్నారు.సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినఅధికారులపై చర్యలు తీసకుంటామన్నారు. ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు 15 పిర్యాదులు చేశారు.

**మేడ్చల్ జిల్లా కల్టెరేట్‌లో...**
**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మే 1. ప్రభాతవార్త :** ప్రజా సమస్యలు సత్వరంగ పరిష్కరించటానికి ప్రజావాణి కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు, సంబంధిత జిల్లా అధికారులు వెంటనే స్పందించి ధరఖాస్తులు పరిష్కరించటానికి తగు చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి సూచించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజావాణి సందర్బంగ జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి ధరఖాస్తులను ఫిర్యాదులను, వినతులను ఆయన స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగ ప్రజావాణిలో 12ధరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఈ సందర్బంగ ఆయన మాట్లా డుతూ జిల్లా వాప్తంగ వివిధ ప్రాంతాల నుంచి సమస్యల పరిష్కా రం కోసం కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణి కోసం ధరఖాస్తులతో వస్తారని వాటిని పరిశీలించి పరిష్కారానికి నిబంధనల మేరకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు సూచించారు. ఏ ఒక్క ధరఖాస్తు కూడ పెండింగ్‌లో పెట్టకుండ చూడాలన్నారు. దీనిలో డిఆర్ఓ లింగ్యానాయక్, జిల్లా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేపడితే చర్యలు

**-మధ్యవర్తుల మాటల నమ్మి ప్రజలు మోసపోవద్దు**
**-అజీజ్‌నగర్ గ్రామ సర్వేనెం 49లో అక్రమ నిర్మాణాలు కూల్చివేత**
**-ఆర్‌డివో, ఆర్.వై వేణుమాధవరావు, తహసీల్దార్ అశోక్ కుమార్**



, పోలీస్ ప్రొటెక్షన్‌తో చేవెళ్ల ఆర్‌డివో వేనుమాధవరావు, అడిషనల్ ఎస్పి, ఏసీపిలు, పోలీసులు, తధితరులు

**మొయినాబాద్,మే1, ప్రభాతవార్త :**
ప్రభుత్వ భూముల్లో అక్రమంగా ఆక్రమించి నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవంటు చేవెళ్ల ఆర్‌డివో ఆర్.వై వేనుమాదవరావు, మొయినాబాద్ మండల తహశిల్దార్ అశోక్ కుమార్ అన్నారు, మొయినాబాద్ మండలంలోని అజీజ్‌నగర్ గ్రామ రెవెన్యూలో గల ప్రభుత్వ భూమి సర్వే నెం 49 లో కోంత మంది వ్యక్తులు అగ్రికల్చర్ ఎంక్రోచ్ మెంట్‌చేసి గ్రామస్థుల దెగ్గర కోంత మంది వద్ద డబ్బులు తీసుకోని ఇండ్లుకట్టుకోమని చెప్తున్నారన్న సమాచారం తెలిసిందన్నారు, రాత్రి కి రాత్రి ప్రభుత్వ భూమిలో రూమ్‌లు నిర్మిస్తున్నారని ఆర్ఐ చంద్రమోహన్ వెల్లి అక్కడ అక్రమంగా నిర్మాణాలు చేయకుడదని, ఇది ప్రభుత్వ భూమి అని చెప్తున్నా వినకుండా ఇష్టానుసారంగా ఇండ్లను అక్రమంగా నిర్మిస్తు, అడ్డుచెప్తున్న ప్రభుత్వ అధికారుల పై తిరగబడుతున్నారు, ఈ విషయం తెలిసిన పై అధికారులు ఆర్‌డివో వెనుమాధవరావు, పోలీస్ ప్రొటెక్షన్‌తో అక్రమంగా ప్రభుత్వ భూమిలో చోరబడి చేపట్టిన నిర్మాణాలను జేసిబితో కూల్చివేసారు, ఈ సందర్బంగా ఆర్‌డివో వేనుమాధవరావు మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో ఎవరైనా అక్రమంగా ఆక్రమిస్తే చూస్తు ఊరుకునేది లేదని తేల్చిచెప్పారు, ప్రభుత్వ భూములపై మధ్యవర్తుల పెత్తనాలు సాగవని, ఎవరి ప్రోత్బలాలు పనికిరావన్నారు, వారి మాటలు సామన్య ప్రజలు విని మోసపోవద్దన్నారు. మండల తహశిల్దార్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో ఎవరు అక్రమంగా నిర్మాణాలు చేపట్టకూడదని ఎలాంటి అనుమతులు లేకుండా ఎవరి ఇష్టానికి వారు ఆక్రమిస్తే, క్రిమినల్ కేసులకు బాధ్యులవౌతరన్నారు. ఎవరో మధ్యవర్తులు చెప్పారని, ఎవరో లీడర్‌లు చెప్పారని, డబ్బులు ఇచ్చి ఎవరు మోసపోవద్దన్నారు, అజీజ్‌నగర్ గ్రామంలో సర్వేనెం 49 ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపడుతున్నారని సమాచారం మా వరకు అందగానే నిర్మాణాలను అపివేసామన్నారు, అయిన కోంత మంది వినకుండా పెడచేవిన పెట్టి, రాత్రికి రాత్రి నిర్మాణాలు చేపడుతున్నారని కట్టిన ప్రతి ఇంటిని నేల మట్టం చేసామని అన్నారు, ఇక ముందు కూడ 49 సర్వేనెంబర్‌లో నిర్మాణాలు చేపట్టిని ఊరుకునేది లేదని హెచ్చరించారు, ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ప్రజలకు ఇబ్బంది అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్‌డివో, వేనుమాధవరావు, తహశిల్దార్ అశోక్ కుమార్, మండల రెవెన్యూసిబ్బంది ఆర్ఐ చంద్రమోహన్, మరియు ఇద్దరు ఏసిపిలు, ఆడిషనల్ ఎస్పి, తదితరులు పాల్గోన్నారు.

# అకాల వర్షం..అపార నష్టం

**-ఉరుములు,మెరుపులతో భారీ వర్షం -నేలరాలిన మామిడి కాయలు**
**-నీటిపాలైన మొక్కజొన్న పంట -బాలాజీనగర్‌లో ఇళ్ళలోకి వరద నీరు**



ఆకాల వర్షానికి నేలకొరిగిన చెట్టు

**కొడంగల్,మే 1ప్రభాతవార్త**
కొడంగల్ నియోజకవర్గంలో ఆదివారం రాత్రి కురిసిన ఈదురుగాలులు, ఉరుములు,మెరుపులతో కూడిన భారీ వర్షం అన్నదాతలకు తీరని నష్టాన్ని మిగిల్చింది.సుమారు రెండు గంటల పాటు కురిసిన భారీ వర్షానికి చేతికొచ్చిన పంటలు నేలకొరిగి నష్టం వాటిల్లగా మామిడి చెట్లకు కాయలు నేలరాలిపోయయి.అలాగే బాలాజీనగర్ ప్రాంతంలో పలువురు ఇళ్ళలోకి వరదనీరు చేరడంతో రాత్రంతా నానా ఇబ్బందులు పడ్డారు.కొడంగల్ మండలంలోని పాతకొడంగల్ గ్రామ శివారులో వేసిన మొక్కజొన్న పంట నీటిపాలయ్యింది.గ్రామానికి చెందిన రైతు రాజశేఖర్ తన 2 ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశాడు.చేతికొచ్చే సమయంలో ఆకాల వర్షానికి పంటంతా నీటి మునిగి తీరని నష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు.అలాగే భారీ వర్షానికి పంట పొలంలో నీరు నిలువడం ఆదురుగాలులకు కంకులు నేలకొరగడంతో సుమారు రూ.2లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు.

అలాగే మండల పరిధిలోని హస్నాబాద్,ఆలేడ్,పెద్దనందిగామ తదితర గ్రామాల్లో మామిడి తోటల్లో ఈదురుగాలులకు మామిడి కాయలు నేలరాలడంతో చేతికొచ్చిన పంటలు ఆకాల వర్షానికి నేలకొరగడంతో దిక్కుతోచని పరిస్థితులు నెలకొన్నాయని మామిడి రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.ఆరుగాలం కష్టపడి కంటికి రెప్పలా కాపాడుకుంటున్న మామిడి తోటలు ఆకాల వర్షానికి మామిడి కాయలు నేలరాలడంతో నష్టం వాటిల్లిందని మామిడి రైతులు తెలిపారు.ఇదిలావుండగా ఈదురుగాలులతో కూడిన వర్షానికి మండలంలోని పలు గ్రామాల రహదారుల్లో రోడ్డు పక్కన ఉన్న చెట్లు నేలకొరగడంతో గంటల తరబడి రవాణా వ్యవస్థ స్తంబించింది.అలాగే విద్యుత్ వైర్లు తెగిపోవడంతో గంటల తరబడి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.కాగా ఆకాల వర్షానికి నష్టపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



భారీ వర్షానికి నేలకొరిగిన మొక్కజొన్న పంటను చూపిస్తున్న రైతు

## హెల్త్‌క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-ఇంచార్జ్ కలెక్టర్ రాహుల్ శర్మ**



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
మూడు రోజుల పాటు నిర్వహించే హెల్త్‌క్యాంప్‌ను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మేడే సందర్భంగా కార్మికు శాఖ మూడు రోజుల పాటు నిర్వహించే హెల్త్ క్యాంప్‌ను వికారాబాద్ సరస్వతి శిశు మందిర్‌లో ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...హెల్త్ క్యాంపులు 3వ తేది వరకు నిర్వహించబడతాయన్నారు. ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి 50 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.భవన నిర్మాణ కార్మిక గుర్తింపు కార్డు ఆధార్ కార్డును తీసుకువెళ్లి కార్మికులందరూ పరీక్షలు చేసుకోవాలన్నారు.వివరాలకు క్యాంపు ఇన్‌చార్జ్ ఇమ్రాన్ 6301877352ను సంప్రదించాల్సిందిగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ సహాయ కార్మిక కమిషనర్ శ్రీనివాస్ రావు,సిఎస్‌సి హెల్త్‌కేర్ సిబ్బంది,పాల్గొన్నారు.

## ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని నిరసన



ఎదులాబాద్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద బైఠాయించి నిరసన తెలుపుతున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, నాయకులు

**ఘట్‌కేసర్, మే 1, ప్రభాతవార్త:**
ప్రభుత్వం ఆర్భాటంగా వరిధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ధాన్యం సేకరణకు అవసరమైన పరికరాలను కూడా అందుబాటులోకి తేలేదని ఎంపిపి వై.సుదర్శన్‌రెడ్డి విమర్శించారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని తిరుమలయ్యబండ వద్ద ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎంపిపి బిజెపి నాయకులతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. యాసంగి పంటను కోసి ధాన్యం అమ్మడానికి రైతులు సిద్దంగా ఉన్నారని అధికారులు కొనుగోలు చేయడం లేదని పేర్కొన్నారు. రైతులు పంటదిగుబడి చేసుకొని 15 రోజులుగా వడ్లను ఎండిబెడుతున్నారని వారంరోజులుగా ధాన్యం ఎప్పుడు కొనుగోలు చేస్తారని ఎదురుచూస్తున్నారని ఎంపిపి తెలిపారు. అధికారులు ధాన్యం సేకరణ చేయడంలో జాప్యం చేస్తుండటంతో రైతులు దళారులకు క్వింటాలు రూ.1,600లకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపిపి, బిజెపి నాయకులు ఇక్కడ బైఠాయించి నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ మండల ప్రధానకార్యదర్శి రాచకట్ల శ్రీశైలం, గ్రామ అధ్యక్షులు కుమారస్వామి, ఉపసర్పంచ్ మాయ నరేశ్, వార్డుసభ్యులు బెలే సురేశ్, నాయకులు నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు



అలియాబాద్ గ్రామంలో సిఐటియు,సిపిఎం ఆఫీస్ వద్ద మేడే సందర్భంగ జెండా ఆవిష్కరణ జరిగిన దృశ్యం,పాల్గొన్న మండల సిఐటియు నాయకులు ఎం.కిష్టప్ప, సిపిఎం నాయకులు ఎల్లయ్య, తదితరులు

**శామీర్‌పేట, మే 1, ప్రభాతవార్త**
శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లో మేడే సందర్భంగ పలు కార్మిక సంఘాల నాయకులు జెండాలను ఆవిష్కరించి మేడే ఉత్సవాలను ఘనంగ జరుపుకున్నారు. సోమవారం శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో, తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని వివిధ గ్రామాల్లో మేడే సందర్భంగ జెండాలను పలు కార్మిక సంఘాల వారు ఆవిష్కరించారు. మేడే సందర్భంగ వివిధ గ్రామాల్లో కార్మికులు, నాయకులు ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగ అలియాబాద్ గ్రామంలోని సంగీత్ పంక్షన్‌హాల్‌లో సిఐటియు,సిపిఎం ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు జరిగాయి. కార్మికుల హక్కుల సాధనకు కృషి జరుగుతుందని, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మికులంతా సంఘటితంగ ఉండాలని పలువురు నాయకులు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు అధ్యక్షులు అశోక్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కోశాధికారి కృష్ణ, రాష్ట్ర,మున్సిపల్ కార్యదర్శి సుధాకర్, అలియాబాద్ ఎంపిటిసి-2అశోక్, ఆర్టీసి నుంచి యూనియన్ నాయకులు కె.కృష్ణ, ఎస్‌డబ్ల్యుసి నుంచి రవీందర్, శామీర్‌పేట మండల సిఐటియు,సిపిఎం నాయకులు ఎం.కిష్టప్ప, నర్సింహ్మా,రత్నకుమారి, రజిత, ఎల్లయ్య, గోపాల్, పలువురు పాల్గొన్నారు. అదే విధంగ వివిధ కార్మిక సంఘాల వారు, ఆటో యూనియన్స్ వారు, సిపిఐ,సిపిఎం, గ్రామపంచాయతీల వర్కర్స్ యూనియన్స్ ఆధ్వర్యంలో మేడే సంబరాలను కార్మికులు,వర్కర్స్ ఘనంగ జరుపుకున్నారు.

## యువతపైనే దేశ భవిష్యత్

**-మత్తు పదార్థాలు లేని సమాజాన్ని నిర్మించాలి**
**-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మే 1, ప్రభాతవార్త**
యువతపైనే దేశ భవిషత్ ఉందని, సక్రమ మార్గంలో పయనించి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఎలాంటి దురఅలవాట్లకు లోనుకాకుండ ఉండాలని, మత్తు పధార్థాలు లేని సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య సూచించారు. ఆల్కహాల్, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలకు దూరంగ ఉండే విధంగ యువత,పెద్దలు కృషి చేయాలని ఆయన సూచించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చైర్‌పర్సన్‌గా వ్యవరించే నషా ముక్త్ భారత్ అభియాన్ సందర్భంగా జిల్లా అధికారుల అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగ పాల్గొన్న మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య మాట్లాడుతూ ప్రస్తుతం సమాజాన్ని ఆల్కహాల్, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు పట్టిపీడిస్తున్నాయని వాటికి దూరంగ ఉండేలా యువత, పెద్దలు కృషి చేయాల్సి ఉందన్నారు. విద్యార్థులు, యువత, ఉన్నత లక్ష్యంతో వెళ్తున్న క్రమంలో ఏ మాత్రం పెడదారిన వెళ్లినా వారి జీవితాలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని దీనిని తల్లిదండ్రులు గుర్తించాలని ఆయన కోరారు. మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరు దూరంగ ఉంటేనే నవసమాజం నిర్మాణమవుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగ మాదద్రవ్యాల వాడకం నియంత్రణకు ఆక్షన్ ప్లాన్ రూపొందించాలని జిల్లా అధికారులకు ఆయన సూచించారు. దీంతో పాటుగా ఇప్పటికే మత్తుపదార్థాలకు బానిసలైన వారిని గుర్తించి వారికి అవసరమైన చికిత్స అందజేయటం జరుగుతుందని అన్నారు. పూర్తిగ మత్తుపదార్థాలను మానివేసే మత్తుపదార్థాల మీద ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వర్‌రావు, ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగ డ్రగ్ ఫ్రీ కంట్రీగా రూపొందించేందుకు కృషి చేస్తామని జిల్లా అధికారులు సమావేశంలో ప్రతిజ్ఞ చేశారు.




మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య,పాల్గొన్న అధికారులు

## ఘనంగా శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి కళ్యాణం



నాగారంలో శ్రీ రమా సత్యనారాయణ స్వామివారి కల్యాణంలో పాల్గొన్న కౌన్సిలర్ అన్నంరాజు లావణ్య శ్రీనివాస్

**కీసర,మే1,ప్రభాతవార్తః**
నాగారం మునిపాలిటీ పరిధిలోని శ్రీ రమా సత్యనారాయణ స్వామి,శ్రీ షిర్డీ సాయిబాబా,శ్రీ పోచమ్మ దేవస్థానంలో సోమవారం స్వామివారి కళ్యాణం స్థానిక కౌన్సిలర్ అన్నంరాజు లావణ్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది.ఉదయం 9 గంటలకు స్వామివారి కళ్యాణం,అనంతరం తీర్ధ ప్రసాద వితరణ జరిగింది.సాయంత్రం 6 గంటలకు స్వామివారి పల్లకి సేవ,రాత్రి 9 గంటలకు పవళింపు సేవ తదితర పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.స్వామివారి కళ్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### నాగారం మున్సిపల్‌లో బిఎల్‌ఓలతో ప్రత్యేక సమావేశం



బూత్ స్థాయి అధికారులు,బిఎల్‌ఓలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న కమీషనర్ వాణిరెడ్డి

**కీసర,మే1,ప్రభాతవార్తః**
నాగారం పురపాలక సంఘం కార్యాలయంలో బూత్ స్థాయి అధికారులు,బిఎల్‌ఓలతో కమీషనర్ వాణిరెడ్డి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పోలింగ్ స్టేషన్ల వారిగా ఓటర్ల జాబితాను సమర్ధవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఫాం 6,7,8లను ఎప్పటికప్పుడు వెరిఫికేషన్ పూర్తి చేయాలని బిఎల్‌ఓలను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కార్యాలయం మేనేజర్ చంద్రశేఖర్,బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

## కేజీబీవీ ఉపాధ్యాయులకు వేసవి సెలవులు లేవు అనడం సరికాదు

**శంకర్‌పల్లి, మే 1, ప్రభాతవార్త :**
రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలన్నింటికి ఏప్రిల్ 25నుంచి వేసవి సెలవులు ప్రకటించిన కేజీబీవీ టీచర్లు పాఠశాలలకు హాజరు కావాలని అధికారులు మౌఖిక ఆదేశాలు జారీ చేయడంతో వారు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని, కావున వెంటనే అధికారులు తమ ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీయూటీఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తుమ్మ లచ్చిరాం, పి.రఘునందన్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. కేజీబీవీ టీచర్లు వేసవి సెలవుల్లో ప్రతి రోజు పాఠశాలకు హాజరు కావాలని, మే 1నుండి మే 31వ తేదీ వరకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని మౌఖిక ఆదేశాలు జారీ చేయడాన్ని వారు తప్పుబట్టారు. జూన్ మొదటి వారంలో యాక్షన్ ప్లాన్ తయారు చేసి విద్యార్థుల నమోదు వివరాలను ఉన్నతాధికారులకు పంపే అవకాశాలు ఉన్నప్పటికి, ముందు వేసవిలో పాఠశాలకు హాజరుకావాలని ఆదేశించడం సరికాదన్నారు. కేజీబీవీలలోని బోధన, బోధనేతర సిబ్బందికి కూడా మిగిత రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయుల మాదిరి వేసవి సెలవులు వినియోగించుకునేలా చర్య లు తీసుకోవాలని, కేజీబీవీ ఎస్‌వోలను మోడల్ స్కూల్ హాస్టల్ నిర్వహణ బాధ్యతలు నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా బీరప్ప జాతర వేడుకలు



బీరప్ప జాతరలో పాల్గొన్న జడ్పీటీసీ

**షాబాద్, మే 1, ప్రభాతవార్త :**
షాబాద్ మండలం బోడంపహాడ్‌లో బీరప్ప జాతరలో జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అభివృద్ధికి రూ.25వేల విరాళం పట్నం అవినాష్‌రెడ్డి అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

## విత్తనంపై సంపూర్ణ అధికారం రైతులదే

### -రిటైర్డ్ ప్రొఫెసర్ భోజిరెడ్డి

**శామీర్‌పేట, మే 1, ప్రభాతవార్త**
దేశంలో ఆరు లక్షల కోట్ల విత్తన వ్యాపారం జరుగుతుందని దీని వల్ల రైతులు నష్టపోతున్నారని, ఇక రైతులు తమ విత్తనాలు తామే తయారు చేసుకోవాలని తనపై సంపూర్ణ అధికారం హక్కులు రైతులదేనని అన్నారు. సోమవారం శామీర్‌పేట మండలంలోని బాబగూడ గ్రామంలో భారతీయ కిసాన్ సంఘ్ (బికెఎస్) తెలంగాణ విత్తన ఆయామ్ సమావేశం రాష్ట్ర విత్తన ప్రముఖ్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు కౌకుంట్ల సురేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగ జరిగిన సమావేశంలో రిటైర్డ్ ప్రొఫెసర్ భోజిరెడ్డి పాల్గొన్నారు. జాతీయ కార్యవర్గసభ్యులు శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ విత్తనాలపై అనేక కంపెనీలు పేటెంట్లు తీసుకుని రైతులను తీవ్ర నష్టాలకు గురిచేస్తున్నారని అన్నారు. నకిలీ విత్తనాలు అమ్మే కంపెనీలపై చట్టపరమైన చర్యలు తీసుకుని రైతులకు నష్టపరిహారాన్ని ఇచ్చే విధంగ చట్టం చేయాలని, విత్తనాలపై సాంకేతిక పరమైన జన్యుపరమైన అంశాలపైన రైతులకు అవగాహన కల్పించాలన్నారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన విత్తన ప్రముఖులు విత్తనాల సమస్యలపై చర్చించారు. దేశంలోని వివిధ పంటలపై జన్యు మార్పిడిని అనుమతులు వెంటనే రద్దు చేయాలని అని పర్యావరణ పరిరక్షణ చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ (బికెఎస్) డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో బికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, ప్రచార ప్రముఖ్ ల్యాగల శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా నాయకులు ప్రభాకర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



బాబగూడలోని రైతు పొలంలో తెలంగాణ విత్తన ఆయామ్ సమావేశం జరిగిన దృశ్యం



కార్మికులను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ దీపిక నర్సింహారెడ్డి



బిఆర్‌టియూ ఆధ్వర్యంలో జరిగిన మే డే వేడుకల్లో పాల్గొన్న మర్రి రాజశేఖర్ రెడ్డి



మే డే సందర్భంగా అన్నోజిగూడలో కార్మికులతో కలిసి నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు.



దమ్మాయిగూడ మున్సిపల్ ఆవరణలో సిఐటియు జెండా ఆవిష్కరణ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్

# మేడ్చల్ జిల్లాలో ఘనంగా మే డే

**మేడ్చల్ మండలంలో**
**మేడ్చల్ మే1,ప్రభాతవార్త :** కార్మికుల దినోత్సవం సందర్భంగా మేడ్చల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి దీపిక నర్సింహారెడ్డి మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో కలిసి మే డే వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మాట్లాడుతూ...మే డే చారిత్రాత్మక చైతన్య దినం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తుడుం గణేష్,సముద్రం సాయి కుమార్,బత్తుల శివ కుమార్ యాదవ్,ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,కొడే మహేష్,నాయకులు మర్రి నర్సింహా రెడ్డి,శేఖర్ గౌడ్,శ్రవణ్ కుమార్ గుప్తా,నడికొప్పు నాగరాజు,మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.
**సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో :** మేడ్చల్ మండల కార్యదర్శి నారెడ్డి శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో అత్వెల్లి గ్రామంలో నారెడ్డి గౌతమ్ రెడ్డి అమరవీరుల స్తూపం వద్ద మరియు మేడ్చల్ మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రపంచ కార్మికుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్పీ పార్టీ వ్యవస్థాపకుడు జకాట శ్రీనివాస్ ,మండల సిపిఐ సహాయ కార్యదర్శి ఎర్రోళ్ల అశోక్,ఎల్లేష్, ఆంజనేయులు, లింగం, ఏఐటియూసీ జిల్లా నాయకులు,జనార్ధన్ రెడ్డి,నాయకులు గోపాల్,యాదగిరి ,మేడ్చల్ మున్సిపల్ సిబ్బంది,భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.
**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో :** కార్మికుల దినోత్సవం సందర్భంగా మేడ్చల్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కార్మిక వర్గానికి మద్దతుగా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వంశీ,జిల్లా కమిటీ సభ్యులు అరుణ్, ప్రవీణ్,నాయకులు జీవన్,గిరి,గాయత్రి శివ,శ్రావణి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.
**బిఆర్‌టియూ ఆధ్వర్యంలో :** మే డే పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా బిఆర్‌టాయూ అధ్యక్షుడు సంబు ప్రభాకర్ ఆధ్వర్యంలో మేడ్చల్‌లోని రాణి ఇంజన్ వాల్స్,మేడ్చల్ ఆటో యూనియన్,షీలా ఫోమ్‌లో నిర్వహించిన మే డే ఉత్సవాల్లో మల్కాజ్‌గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ మర్రి రాజశేకర్ రెడ్డి పాల్గొని జెండాను ఆవిష్కరించారు.అనంతరం కార్మికుల పోరాటాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిఆర్‌టీయూ అధ్యక్షుడు సంబు ప్రభాకర్,బిఆర్‌టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్ సింగ్,రాణి ఇంజన్ వాల్స్ జనరల్ సెక్రటరీ నర్సింహా చారి,మేడ్చల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ స్వామి యాదవ్,ఈఎస్ఐ బోర్డ్ మెంబర్ రమణ రెడ్డి,షీలా ఫోం ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ సిరజుద్దీన్, రాణి ఇంజన్ వాల్స్ ,జనరల్ సెక్రెటరీ చారి,ప్రదీప్ సింగ్, నవీన్ కుమార్,శ్రీనాథ్,స్మరన్ కుమార్,భీము నాయుడు, నరేష్,జయజ్యోతీ లెంక,కార్మికులు పాల్గొన్నారు.

**పోచారం మున్సిపల్‌లో**
**ఘట్‌కేసర్ రూరల్, మే 1, ప్రభాతవార్త:** కార్మికుల సంక్షేమం కొరకు బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్‌లో చైర్మన్ బి. కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం అయిన మే డే వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. అన్నోజిగూడలోని ఎస్‌టీ కమ్యూనిటీ హాలు నుండి కార్మికులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం శివాస్ ఫంక్షన్ హాలులో జరిగిన కార్యక్రమంలో కార్మికులకు మున్సిపల్ చైర్మన్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ కొండల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పనికి కార్మికుడి ఆవశ్యకత ఎంతో ఉందని అన్నారు. కార్మికులకు తగిన గుర్తింపుతో పాటు వేతనం ఇచ్చి గౌరవించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. సమాజ ప్రగతిలో కార్మికుల శ్రమ ఎంతో ఉందని అన్నారు. ఈ సందర్భంగా కార్మికులకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం కార్మికులకు చైర్మన్ అన్నం వడ్డించారు. కార్మికులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు కమిషనర్ ఎ. సురేశ్, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ. అక్రం అలీ, మున్సిపల్ మేనేజర్ నర్సిములు, ఎఈ. నరేశ్, బీఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, నాయకులు అబ్బవతి నర్సింహా, సుర్వీ శ్రీనివాస్ గౌడ్, సీపీఎం జిల్లా నాయకుడు చింతల యాదయ్య, సబిత తదితరులు పాల్గొన్నారు.

**ఘట్‌కేసర్ మండలంలో..**
ఘట్‌కేసర్ మండలంలోని పలు గ్రామాల్లో ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మండలంలోని అవుశాపూర్‌లోని కార్మిక భవన్‌లో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి కార్మిక దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేసి కార్మికులతో కలిసి వేడుకలు జరుపుకున్నారు. ఇదే గ్రామంలో జరిగిన మరో కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వై. కావేరిలు కార్మిక దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, గ్రామ పంచాయతీ సభ్యులు బొడిగే శ్రీనివాస్ గౌడ్, కొలిచెలిమి వీరేశం, కుశలవరెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కంచర్ల వెంకట్ రెడ్డి, బీజేపీ నాయకులు ఏనుగు మశ్చేందర్ రెడ్డి, పి. సాయిలు, కార్మిక సంఘం నాయకులు గడీల ఆంజనేయులు గౌడ్, శ్రీరాములు, కిష్టయ్య, మల్లేశ్, బస్వయ్య, బాస్కర్, బుచ్చాలు, నవీన్ తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

**కీసర మండలంలో**
**కీసర,మే1,ప్రభాతవార్తః** మండలంలోని గోదుమకుంట గ్రామంలో మేడే వేడుకలు సోమవారం గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మేడే అంటే చారిత్రాత్మక చైతన్య దినమన్నారు.ప్రపంచ కార్మికులంతా మేడేను చారిత్రాత్మకమైన చైతన్య దినంగా పాటించి కార్మికుల హక్కుల కోసం ప్రాణాలు వదిలిన అమరులకు నివాళులు అర్పించే దినంగా ప్రపంచ దేశాలు ప్రకటించుకున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డి,ఉపసర్పంచ్ సోమని ఆంజనేయులు,ఎంపిటిసి మంచాల కిరణ్‌జ్యోతి ప్రవీణ్‌కుమార్,వార్డు సభ్యులు పుట్ట బాలరాజుగౌడ్,చీర శేఖర్,చీర రజిత శ్రీ మహేష్,సామల ప్రేమ్‌నాథ్‌రెడ్డి,తాండూరి సంధ్య దశరథ,నాచారం పద్మ యాదగిరిగౌడ్,మంచాల స్వరూప పెంటయ్య,జంగం శివలింగం యాదవ్,కో ఆప్షన్ సభ్యులు,స్టాండిగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ పురపాలక సంఘ కార్యాలయం వద్ద మేడే సందర్భంగా జరిగిన జెండావిష్కరణలో పాల్గొన్న మునిసిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్, కార్మికులు



ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్మికుల జెండావిష్కరణలో పాల్గొన్న సర్పంచ్ బైరు రమాదేవి రాములుగౌడ్, కార్యదర్శి గౌతమి, కార్మికులు

**దమ్మాయిగూడలో మున్సిపాలిటీలో ...**
దమ్మాయిగూడ మున్సిపాలటీ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో సిఐటియు జెండా ఆవిష్కరణ సోమవారం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కార్మిక సోదరులకు మంచి భవిష్యత్తు ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ,ప్రైవేటు రంగాల సంస్థలను ఏర్పాటు చేసి కొన్ని లక్షల మంది నిరుద్యోగులకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగ కల్పన కిల్పించిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి,కామాటి సిబ్బంది,స్వీపర్లు, వాటర్ మెన్లు,అటెండర్లు,డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## మూడేళ్లలో రూ.66 కోట్లతో నాగారం అభివృద్ధి

**కీసర,మే1,ప్రభాతవార్తః**
మున్సిపల్ కమీషనర్,అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ సత్యనారాయణ ఐఏఎస్‌ని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పురపాలక సంఘంకు సంబంధించిన మూడేళ్లలో చేసిన అభివృద్దిపై ముద్రించిన కరపత్రాలను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గడిచిన మూడేళ్లలో 66 కోట్ల రూపాయలతో నాగారం మున్సిపని అభివృద్ది పథంలో నడిపించడం జరిగిందన్నారు.మున్సిపల్ పరిధిలోని 20 వార్డులలోని పలు కాలనీలలో 8 కోట్లతో సీసీ రోడ్లు,7 కోట్లతో అంతర్గత మురికి కాలువలు,5 కోట్లతో బిటి రోడ్లు నిర్మించి ప్రజల ఇబ్బందులను తొలగించడం జరిగిందన్నారు.15 కోట్లతో మున్సిపాలటీ పార్కులు,కమ్యూనిటి హాలు,ప్రహరీ పనులు,చేపట్టి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసకొచ్చామన్నారు.మున్సిపాలిటీలో 4.5 కోట్లతో నిర్మించనున్న మార్కెట్ పనులు జరుగుతున్నాయని తెలిపారు.నాగారం, రాంపలిలో నాలుగు చోట్ల 3 కోట్లతో వైకుంఠధామాలను అభివృద్ది పనులు చేపట్టగా మూడు చోట్ల పనులు పూర్తి కాగా మరో చోట పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. చెత్త సేకరణకు కోటి 32 లక్షలతో ట్రాక్టర్లు,ఆటోలు కొనుగోలు,50 లక్షలతో చేపట్టిన జంక్షన్ పనులు పూర్తి చేశామని వివరించారు.13 కోట్లతో హరితహారం,స్వచ్ఛ సర్వేక్షన్,ఇతర పనులు చేసినట్లు తెలిపారు.డైన్ బాక్స్ పనులకు 8 కోట్లు,సీసీ రోడ్లకు కోటి 30 లక్షలు,అంతర్గత మురికి కాలువ పనులకు హెచ్ఎండిఏ 60 లక్షలు కేటాయించగా పనులు త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. మున్సిపాలిటీలో నిరంతరం నిఘా కోసం 32 లక్షలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు.ఐకాం కంపెనీ సహకారం స్వీపింగ్ మిషన్ కొనుగోలు చేశామని చెప్పారు.40 లక్షలతో మున్సిపాలిటీలో నాలుగు చోట్ల బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్,కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ పాల్గొన్నారు.



మున్సిపల్ కమీషనర్ సత్యనారాయణని కలిసి బ్రోచర్‌ని అందజేస్తున్న నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

## యువత ప్రగతిపథం వైపు పయనించాలి

**ఘట్‌కేసర్, మే 1, ప్రభాతవార్త:** విద్యార్థులు అనుకున్న లక్ష్యాలు చేరుకోవడానికి నిరంతరం కృషి చేయాలని యాక్సెంచర్ ఆటోమేషన్, నవకల్పన విభాగం ప్రిన్సిపల్ మున్‌మున్‌దాస్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో వెబ్‌స్క్రాపింగ్ అనే అంశంపై ఏ2ఐ అనుసంధానంతో కృత్రిమ విభాగం సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ మున్‌మున్‌దాస్ మాట్లాడుతూ యువత ప్రగతి సాధించడానికి ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. వెబ్‌స్క్రాపింగ్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. వెబ్‌స్క్రాపింగ్ అనేది వెబ్‌సైట్‌ల నుంచి వివిధ రకాల డేటాను సేకరిస్తుందని స్ప్రెడ్‌షీట్‌లోనికి మారుస్తుందని వివరించారు. భవిష్యత్‌లో వెబ్‌స్క్రాపింగ్‌లో మరిన్ని మార్పులు వచ్చే అవకాశం ఉందని వినియోగించుకోవాలని సూచించారు. ఈసందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. హెచ్‌ఓడీ డాక్టర్ మల్లికార్జున్, కార్యక్రమ సంచాలకుడు విక్టర్ డేనియల్‌లు హజరై మాట్లాడారు. మోనీష్, అక్షితలు విద్యార్థుల సంచాలకులుగా వ్యవహరించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**దోమ.మే 1 ప్రభాతవార్త :**
మండల పరిదిలోని బొంపల్లి గ్రామానికి చెందిన పట్నం శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న పర్గి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి అందుబాటులో లేకపోవడంతో సోమవారం నాడు గ్రామానికి చెందిన తన అనుచరులు,యంపిటిసి రాములు వెళ్ళి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని అందించారు.ప్రభుత్వం నుండి రావలసిన పథకాలు ఎమ్మెల్యే ద్వారా మృతుని కుటుంబ సభ్యులకు వెంటనే అందింప జేస్తామని హామి ఇచ్చారు.మృతుని అంత్యక్రియల కోసం తక్షణ సహాయంగా 5000 వేలు కుటుంబ సభ్యులకు అందజేసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమములో బిఆర్ఎస్ నాయకులు గ్రామ అద్యక్షులు బోయిని చంద్రశేఖర్,బొంపల్లి మాజి యంపిటిసి సంగయ్య, షేర్‌ఖాన్,గౌస్‌పాషా,వెంకటయ్య,మనోహర్,రమేశ్,రాములు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీచేసిన తహసీల్దార్

**కౌడిపల్లి, మే 1, ప్రభాతవార్త:** మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని తహసీల్దార్ కమలాద్రి రైతులకు సూచించారు. సోమవారం ఐకెపి ఆధ్యర్యంలో వెంకట్రావ్‌పేటలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని తీసుకొచ్చిన రైతులకు అవగాహన కల్పించి, మ్యాచర్ శాతం, పోల్లు తదితర ఆంశాలను పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేయాలని తహసీల్దార్ కమాలాద్రి పేర్కొన్నారు. ధాన్యం కొలతలలో ఎలాంటి అవినీతికి పాల్పడినట్లు రుజువైతే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం సంగమేశ్వర్, ఆర్ఐ శ్రీహరి, సిసి నగరాజ్, వీఆర్ఎ స్వామిదాసు, కొనుగోలు కేంద్రం నిర్వహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### -టీఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్రె ప్రభాకర్

**కొల్చారం, మే 1 ప్రభాతవార్త:** అకాల వర్షాలతో చేతికి వచ్చిన పంటలు నేల పాలయ్యాయని, ఎకరానికి రూ. 20 వేలు ఇచ్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని టీఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్రె ప్రభాకర్ అన్నారు.సోమవారం కొల్చారంలోని తహశీల్దార్ చంద్రశేఖర్‌రావుకు సమస్య లతో కూడిన వినతిపత్రాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా పుర్రె ప్రభాకర్ మాట్లాడుతూ అకాల వర్షాలతో కొల్చారం మండలంలో వరి, మొక్కజొన్న, మామిడి, మిరపపంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. అకాల వర్షాలతో 70 శాతం మంది రైతులకు తీవ్ర నష్టం జరిగిందని చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వ్యవసాయ శాఖ సర్వే నిర్వహించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పెద్దమ్మ తల్లి ఆలయ భూమిపూజకు హాజరు కావాలని మదన్‌రెడ్డి, సునీతారెడ్డిలకు ఆహ్వాన పత్రిక అందజేత

**కొల్చారం, మే 1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అప్పాజిపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వరనయంలో ఈ నెల 3వ తేదీన బుధవారం గ్రామ శివారులో నిర్మించ తలపెట్టిన పెద్దమ్మతల్లి దేవాలయం భూమిపూజకు హాజరుకావాలని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డిలకు హైదరాబాద్‌లోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి అప్పాజిపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి చలం ఝాన్సీ యాదగిరి, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చింతల కిషన్, ఉప సర్పంచి చింతల దేవయ్య, కన్నెబోయిన శేఖులు, కొంగోటి వీరేశం, బాగాయల పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

### వినియోగదారుల అవసరాలను పరిష్కరించడమే లక్ష్యం

శామీర్‌పేట మే1,ప్రభాతవార్త : ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకు హెడ్‌డిఎఫ్‌సి బ్యాంక్,ప్లాట్‌ఫారమ్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ స్మార్ట్ సాథీని అందుబాటులోకి తీసుకువచ్చింది.ఇది పటిష్టంగా డిజిటల్‌గా నిర్మించబడిన అత్యాధునిక పరిష్కారమైన డిజిటల్ డిస్ట్రిబ్యూషన్ ఎనేబుల్డ్ టెక్నాలజీ ఆర్కిటెక్చర్ తన వినియోగదారులు అందరికీ సురక్షితమై,వినియోగదారుల స్నేహపూర్వక అనుభవాన్ని అందిస్తుంది.ఈ ప్రయోగం వృద్ధి చెందుతున్న తన వినియోగదారుల అవసరాలను పరిష్కరించే వినూత్న పరిష్కారాలను అందించే హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్ మిషన్‌లో ఒక ముఖ్యమైన మైలు రాయిని సూచిస్తుంది.

## మహిళల గౌరవానికి భంగం వాటిల్లకుండా ప్రతి ఒక్కరూ ప్రవర్తించాలి

### -మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మే 1, ప్రభాతవార్త**
మహిళల గౌరవానికి భంగం వాటిల్లకుండా ప్రతి ఒక్కరు మర్యాదగ ప్రవర్తించాలని, మహిళలను గౌరవించటం మన సాంప్రదాయమని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య పేర్కొన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో మహిళలు పనిచేసే స్థలంలో మహిళలపై లైంగిక వేధింపులు నివారణ, నిషేదం-పరిష్కార చట్టం 2013 (పోష్ చట్టం) పై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశంను ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య మాట్లాడుతూ మహిళలు వారు పనిచేసే ప్రదేశంలో వారిని గౌరవించటంతో పాటు స్వేచ్ఛ మర్యాదలకు ఏ మాత్రం భంగం వాటిల్లకుండ వారి హక్కులను పరిరక్షించటానికి కృషి చేయాల్సిన అవసరం అందరిపైన ఉందని అన్నారు. జిల్లాలోని ప్రతి కార్యాలయంలో మహిళలకు సంబంధించి గౌరవం ఇవ్వాలని వారి హక్కులకు భంగం వాటిల్లకుండ చూడాలని అన్నారు. దీంతో పాటు అన్ని కార్యాలయాల్లో ఐసిఎస్ ఏర్పాటు చేసి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించాలని అభిషేక్ ఆగస్త్య సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డిడబ్ల్యుఓ అక్కేశ్వర్‌రావు, ఆయా శాఖల జిల్లా అధికారులు, మహిళా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య,పలువురు అధికారులు ఎవురు అధికారులు

## ఖోఖో క్రీడా వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

### ..మేడ్చల్ జిల్లా యువజన,క్రీడల అధికారి బలరామరావు,

**శామీర్‌పేట, మే 1, ప్రభాతవార్త**
అలియాబాద్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఖోఖో క్రీడల వేసవి శిక్షణ శిబిరంను సోమవారం ప్రారంభించారు. శామీర్‌పేట మండలంలోని అలియాబాద్‌లో హైస్కూల్ గ్రౌండ్‌లో వేసవి క్రీడా ఖోఖో శిక్షణ శిభిరాన్ని ఏర్పాటు చేశారు. దీన్ని మేడ్చల్ జిల్లా యువజన,క్రీడల అధికారి బలరామరావు, అలియాబాద్ గ్రామ సర్పంచు గుర్క కుమార్‌యాదవ్‌లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగ జిల్లా క్రీడల,యువజన అధికారి బలరామరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికారక సంస్థ (సాట్స్) ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా యువజన,క్రీడల శాఖ పరిధిలో 10క్రీడా మైదానాలలో మే 1నుంచి 31వ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరం నిర్వహించి ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగ పాల్గొన్న గ్రామ సర్పంచు గుర్క కుమార్‌యాదవ్ మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు, క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జనరల్ సెక్రటరీ గుర్రం సత్తిరెడ్డి మాట్లాడుతూ అలియాబాద్ గ్రామంలో ఉన్న 14సంవత్సరాలలోపి బాలబాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉదయం, సాయంత్రం సమయంలో శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో క్రీడాకారుల తల్లిదండ్రులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



అలియాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఖోఖో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభమైన దృశ్యం

## ఘట్‌కేసర్‌లో మాధవరెడ్డి జయంతి



ఘట్‌కేసర్‌లో మాజీమంత్రి మాధవరెడ్డి స్మారక స్థూపానికి నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

**ఘట్‌కేసర్, మే 1, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్‌లో సోమవారం మాజీ మంత్రి స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి 74వ జయంతిని నిర్వహించారు. మాధవరెడ్డి వంతెన వద్ద ఉన్న ఆయన స్మారకస్థూపానికి టిడిపి నాయకులు పూలమాళలు వేసి నివాళులు అర్పించారు. అంతకుముందు మాజీ మంత్రి ఉమా మాధవరెడ్డి, యాదాద్రి జడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డిలు వచ్చి స్థూపానికి నివాళులు అర్పించి వెళ్లారు. ఈసందర్భంగా మాధవరెడ్డి అందించిన సేవలను నాయకులు కొనియాడారు. ఈకార్యక్రమంలో ఘట్‌కేసర్ మండల టిడిపి అధ్యక్షులు వేముల సంజీవగౌడ్, కీసర మండల అధ్యక్షులు సుంకరి వెంకటేష్, నాగారం మున్సిపల్ అధ్యక్షులు కొండ జంగారెడ్డి, నాయకులు తుమ్మల చంద్రశేఖర్‌రెడ్డి, ఎలిమినేటి విఠల్ రెడ్డి, బి.సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి : సర్పంచ్‌లు



**తలకొండపల్లి మే1,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రంలో జూనియర్ మరియు ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె నాలుగవ రోజుకు చేరింది.తమ న్యాయమైన డిమాండ్ కోసం సమ్మె నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులకు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ...పంచాయతీ కార్యదర్శుల సమ్మె వల్ల గ్రామాల్లో పరిపాలన స్తంభించిపోయిందని ప్రభుత్వం స్పందించి పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని సర్పంచ్‌లు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు లలిత జ్యోతయ్య,రమేష్,శ్రీశైలం,కుమార్,కిషన్,రమేష్,నరేందర్,రఘుపతి,మాజీ ఎంపిటిసి యాదయ్యలు పంచాయతీ కార్యదర్శులకు మద్దతు తెలిపిన వారిలో ఉన్నారు.

## గడ్డమీది తండాలో కంటి వెలుగు ప్రారంభం

**తలకొండపల్లి మే1,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని గడ్డమీది తండా గ్రామపంచాయతీలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ ఈశ్వర్ నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రతి ఒక్కరూ కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శేస్య,వార్డు సభ్యులు,రాములు,బామిని, రమేష్, డాక్టర్లు ,ఎఎన్ఎంలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మొయినాబాద్, మే 1, ప్రభాతవార్త :** రంగారెడ్డిజిల్లాలోని హయత్‌నగర్‌కు చెందిన వార్డ్ అండ్ డీడ్, హైస్కూల్ 2003 వ సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు 20 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా మొయినాబాద్ మండలంలోని ఓ ఫామ్‌హౌస్‌లో వేడుకలు నిర్వహించారు, పాతస్నేహితులంతా కలిసి వారి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆత్మీ అలింగనం చేసుకుంటు, సంతోషించారు. ఒక్కరి బాగోగులను ఒక్కరు తెలసుకుంటు ముచ్చటించారు, 20 ఏళ్ల క్రితం చదివిన స్కూల్‌ను వారిని ఉచితంగా మంచి ఉన్నతమైన ఇంగ్లిష్ విద్యాబోధన చేసిన మిషినరి స్కూల్ వార్డ్ అండ్ డీడ్ స్కూల్‌కు ఇప్పటికి కృతాజ్ఞులుగా ఉన్నామన్నారు, ప్రస్తుతం ఇప్పుడు మాత్రం ఉచితంగా స్కూల్‌ను నడిపించే పరిస్థితులు లేకపోవడంతో, పేద విద్యార్థులకు ఆర్థిక సహయం చేస్తున్నామని అన్నారు, ప్రతి ఒక్కరు వారు వారు చదివిన స్కూల్‌ను వారికి తోచినంత ఆర్థిక సహయాలు, అవసరాలు తీర్చడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ రోజు ప్రతి ఒక్కరము మంచి ఉన్నత స్థాయిలో ఉన్నామంటే మాకు చదువు చెప్పిన గురువులే కారణమని వారిని గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో చిన్నమంగళారం బోర్ర రాజు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,

## తెలంగాణ భరోసా సభ పోస్టర్, కరపత్రం విడుదల



బీఎస్పీ సభ పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

**కడ్తాల్,మే 1 ప్రభాతవార్త :** బహుజన ఛలో హైదరాబాద్ తెలంగాణ భరోసా పోస్టర్, కరపత్రం బీఎస్పీ కల్వకుర్తి ఇంఛార్జి కొమ్ము శ్రీనివాస్ యాదవ్ విడుదల చేశారు. నియోజకవర్గంలోని కడ్తాల్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో మే 7న సాయంత్రం బీఎస్పీ ఆధ్వర్యంలో జరిగే తెలంగాణ భరోసా సభ పోస్టర్, కరపత్రం రిలీజ్ చేశారు. కార్యక్రమానికి బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి వస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలో ఈ వెనుకబడ్డ వర్గాలు అణిచివేయబడ్డ వర్గాలు బతుకులు మారాలంటే క్రింది వర్గాల నుండి వచ్చిన బీఎస్పీ పార్టీకి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బహుజనులకు భరోసా ఇవ్వడానికి తెలంగాణ రాష్ట్రానికి వస్తున్న జాతీయ అధ్యక్షురాలు మాయావతికి పెద్ద ఎత్తున వెళ్లి స్వాగతం పలికి సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గురిగిల మహేష్, ఉపాధ్యక్షులు కొత్తపల్లి మహేష్, మండల నాయకులు నరేష్,ప్రశాంత్,యాదయ్య, సిద్ధు,లక్ష్మిబాయ్,బీఎస్పీ సీనియర్ నాయకులు శ్రీశైలం పాల్గొన్నారు.

## రక్తదానం మరొకరి ప్రాణాలను కాపాడుతుంది

**షాద్‌నగర్, మే 1, (ప్రభాతవార్త) :** రక్తదానం చేయడంతో మరొకరి ప్రాణాలను నిలబెట్టిన వారమవుతామని, ప్రతి ఒక్కరు రక్తదానం చేసి మరొకరి ప్రాణదాతలుగా మారాలని కార్మిక సంక్షేమ సంఘం నాయకులు అన్నారు. సోమవారం మే డేను పురస్కరించుకొని షాద్‌నగర్ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ప్రాగణంలో కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం పలువురు కార్మిక సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ... కార్మికుల హక్కుల కోసం ఎందరో మహానుభావులు తమ రక్తాన్ని చిందించారని, అలాంటి కార్మికులను స్మరించుకుంటూ నేడు కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఈ మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఒకప్పుడు హక్కుల కోసం రక్తం చిందించి, నేడు ఇతరుల ప్రాణాలు కాపాడాటానికి రక్తదానం చేస్తున్నామని, ఇందుకు ముందుకు వస్తున్నా యువతకు, కార్మికులకు, కర్షకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. రక్తదాం చేయడానికి మరింత మంది యువత ముందుకు రావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంక్షే సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్, రెడ్ క్రాస్ ఛైర్మన్ నటరాజన్, సీనియర్ నాయకులు పాతూరి వెంకట్రావ్, నక్క బాల్‌రాజ్ పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న సురేందర్‌కు రక్తదాత సర్టిఫికెట్‌ను అందజేస్తున్న నాయకులు.



తలకొండపల్లి మండల కేంద్రంలో మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం



మొయినాబాద్ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



యాచారం మండల కేంద్రంలోని సాగర్ రహదారిపై మేడే ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు



మేడే సందర్భంగా కార్మికులకు బట్టలు పంపిణీ చేస్తున్న సర్పంచ్



మేడే వేడుకల్లో పాల్గొన్న చైర్‌పర్సన్

# కార్మికుల పోరాట ఫలితమే మే డే

**తలకొండపల్లి మండలంలో ...**

**తలకొండపల్లి మే1,ప్రభాతవార్త :** ప్రపంచంలో అనేక మంది కార్మికుల పోరాట త్యాఫలితంగా 8గంటల పని దినాన్ని సాధించుకున్నామని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గుమ్మడి కురుమయ్య తెలిపారు.తలకొండపల్లి మండల కేంద్రంతో పాటు పడకల్,దేవుని పడకల్,గ్రామాల్లో హమాలీ కార్మికులు,భవన నిర్మాణ కార్మికులు,గ్రామపంచాయతీ కార్మికులు,రైతలు వ్యవసాయ కూలీలు తదితరుల సమక్షంలో ఆయా గ్రామాల్లో మే డే సందర్భంగా జెండావిష్కరణ కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కానుగుల వెంకటయ్య,హమాలీ కార్మికులు మైసయ్య,లక్ష్మయ్య,జంగయ్య,రాజు రమేష్,కార్మికులు అలివేల యాదమ్మ,పాండు రామచంద్రి,భవన నిర్మాణ కార్మికులు లక్ష్మయ్య,జంగయ్య, రమేష్,మల్లేష్, పర్వతాలు, కృష్ణయ్య,వెంకటయ్య,రామస్వామి,పాల్గొన్నారు.

**జిల్లెడు చౌదరిగూడ మండలంలో**

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 01,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం మె డే కార్యక్రమాన్ని ఘనంగ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో జెండా విష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను సక్రమంగ అమలు చేయాలని అన్నారు. కార్మికులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన ప్రతి సదుపాయం అందాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సీపిఐ, సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మొయినాబాద్ మండలంలో...**

**మొయినాబాద్, మే,1 ప్రభాతవార్త :** అఖిలభారత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘణంగా మే,డే దినోత్సవం ఘనంగా నిర్వహిస్తు, కార్మికుల జెండాను ఆవిష్కరించారు, సోమవారం మొయినాబాద్ మండల చౌరస్తాలో ఉదయం కార్మిక సంఘాల నాయకులు ఆర్.సి.పి.ఎస్ రాష్ట్ర కార్యదర్శి పి.నాగిరెడ్డి, రాష్ట్ర సహాయకార్యాదర్శి శంకర్ గౌడ్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిలుగా హాజరయ్యారు, ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ బిజెపి, ప్రభుత్వం నరేంద్రమోడీ కార్మికుల పాలిట శాపంగా మారి, శ్రామికుల హక్కులను కాలరాస్తుండని ఆరోపించారు, త్వరలోనే మోడి ప్రభుత్వాన్ని కార్మికులంతా కలిసి కద్దెదించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు, ఈ కార్యక్రమలో అంజనేయులు, నందు, రవికుమార్, ఎండి. సతీమ్, ఎండి. సత్తార్, హన్మంతు, శ్రీశైలం తధితరులు పాల్గొన్నారు,

**యాచారం మండలలో**

**యాచారం, మే 1 ప్రభాతవార్త :** యాచారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బి. మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ .. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కార్మిక హక్కులను కాలరాస్తూ, కార్పోరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగా చట్టాలు తీసుకువస్తూ కార్మికులను ఆధునిక బానిసలుగా మారుస్తుందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మేడే స్పూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. మండలంలోని మాల్, కొత్తపల్లి, చింతపట్ల, మేడిపల్లి, నల్లవెల్లి, చింతుల్ల, నందివనపర్తి, తమ్మలోనిగూడ తదితర గ్రామాల్లో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి. అంజయ్య, మండల కార్యవర్గ సభ్యులు బ్రహ్మయ్య, జంగయ్య, చందునాయక్, మండల కమిటీ సభ్యులు, నానక్‌నగర్ సర్పంచ్ దంతుక పెద్దయ్య, ధర్మాన గూడెం సర్పంచ్ భాషయ్య, కొత్తపల్లి ఉపసర్పంచ్ కావాలి జగన్, తావునాయక్, అమీర్‌పేట మల్లేష్, ఎం. వెంకటయ్య, ఉడుతల జంగయ్య, వ్యకాస రాష్ట్ర కమిటీ సభ్యురాలు పుష్ప, ప్రజా సంఘాల నాయకులు ఐలయ్య, పోలే విప్లవ్‌కుమార్, మహేందర్, గ్రామపంచాయితీ కార్మికులు, కర్షకులు తదితరులు పాల్గొన్నారు.

**నందివనపర్తి గ్రామంలో ...**

మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో సామాజిక తెలంగాణ ఉద్యమనేత కొంగరి లింగం ఆధ్వర్యంలో సోమవారం మేడే సందర్భంగా గ్రామపంచాయితీ కార్మికులు, మేస్త్రీలకు శాలువాలు కప్పి మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొంగరి లింగం మాట్లాడుతూ కార్మికుల త్యాగం, సాహసంతోనే మేడే జరుపుకుంటున్నామన్నారు. కార్మికులు వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా శ్రామిక లోకం పిడికిలి బిగించి చైతన్య పోరాటంతో హక్కులు సాధించుకున్న తీరును, వారి చైతన్యాన్ని వివరించారు. మేడే ఒక చారిత్రాత్మక చైతన్యదినమన్నారు. చికాగోలో కార్మికులు 8 గంటల పనివిధానం, కార్మిక హక్కుల కోసం రక్తతర్పణం చేసి తమ హక్కులను సాధించుకున్న సందర్భంగా నాటి నుండి మేడే వేడుకలు జరుపుకుంటున్నారన్నారు. పారిశ్రామిక యుగం ఏర్పడిన తరువాత కలిగిన అతి పెద్ద మార్పు మేడే అన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి. అంజయ్య, కార్యదర్శి మూలి జంగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంగలి మల్లయ్య, తాపీ మేస్త్రీ కార్మికుల గ్రామ కమిటీ అధ్యక్షులు టి. శ్రీరాములు, భీమ్లానాయక్, ఎం. ఆనంద్, రమేష్, వెంకటేష్, రవి, గణేష్, మల్లేష్, నర్సింహ, శేఖర్, లక్ష్మణ్, లక్ష్మమ్మ, అరుణ పాల్గొన్నారు.

**కడ్తాల్ మండలంలో**

**కడ్తాల్,మే 1 ప్రభాతవార్త :** మేడే ఒక చారిత్రాత్మక చైతన్య దినమని, ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయంలో మేమూ మనుషులమే, మా శక్తికి కూడా పరిమితులుంటాయని ఈ చాకిరీ మేం చేయలేదని పనిముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పనిదినం కోసం పోరాడటం, చివరకు ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనమని కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి అన్నారు. కార్మికుల సంక్షేమం కొరకు ప్రభుత్వ అనేక పథకాలు అందిస్తుందని తెలియజేశారు. మేడే సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేసి కార్మికులందరికి సబ్బులు, దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ, వార్డు సభ్యులు నాగిళ్ల మల్లయ్య, దోనాదుల మహేష్, నాయకులు, క్యామ వెంకటయ్య,మూడ అశోక్, కందికంటి వెంకటయ్యగౌడ్,నాగార్జున, జగదీష్ పాల్గొన్నారు.

**కొత్తూర్ పురపాలికలో..**

**కొత్తూర్, మే 01, ప్రభాతవార్త :** మేడే దినాన్ని అంతర్జాతీయ కార్మిక దినోత్సవం శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనదని మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ తెలిపారు. సోమవారం మేడే దినోత్సవం సందర్భంగా కొత్తూర్ పురపాలికలో కార్మిక జెం డా ఎగురవేసి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... సమాజ గతిని, పురోగతిని శాసించేది, నిర్ధేశించేది శ్రామిక వర్గమేన న్నారు. అనంతరం కొత్తూర్ పురపాలకిలో మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్ కార్మికులకు గుర్తింపు ఐడి కార్డులను అందజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ డోలి రవీందర , కౌన్సిలర్లు కోస్గి శ్రీనివాస్, మాదారం నరసింహ్మగౌడ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కులు జనార్ధన్‌చారి, గోవింద్‌రెడ్డి, బ్యాగరి యాదయ్య, ఆంజనేయులుగౌడ్, రవినాయక్, శ్రీనివాస్‌చారి, రాఘ వేందర్‌యాదవ్, జోగు బాల్‌రాజ్, ప్రభాకర్‌రెడ్డి, కార్మికులు ఉన్నారు.

## పంట నష్ట బాధిత రైతులను ఆదుకోవాలి

**- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్.**



మామిడి పంట నష్టపోయిన రైతుతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు.

**కొందుర్గు, మే 1, (ప్రభాతవార్త) :**
అకాల వర్షం వలన పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇంఛార్జ్ వీర్లపల్లి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మండల పరిధిలోని ఆగిర్యాల, వెంకిర్యాల పాత అగిర్యాల గ్రామాల్లో ఆదివారం కురిసిన అకాల వర్షం చేత నేల పాలైన వరి పంట, మామిడి పంటలను పరిశీలించారు. అక్కడి నుంచే ఆయన ఫోన్ ద్వార వ్యవసాయాధికారులతో మాట్లాడి రైతులకు పంట నష్టం పరిహారం అందేలా కృషి చేయాలని కోరారు. అనంతరం స్థానిక ఇందిర భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ... రైతులు రాత్రింబవళ్లు కష్టపడి సాగు చేసిన పంటలన్ని వడగళ్ల వానకు నెలమట్టం కావడం బాధకరమన్నారు. నేరుగా రైతులతో మాట్లాడి వారిని ఓదార్చారు. ప్రభుత్వం రైతులను ఆదుకోకపోతే రైతుల తరుపున ఆందోళన చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఎ.కృష్ణారెడ్డి, నాయకులు తుమ్మలపల్లి జితేందర్‌రెడ్డి, బోరిగ నరేందర్, అంజిరెడ్డి, గోవర్ధన్‌గౌడ్, బాబర్‌ఖాన్, రఘు, రాజు, పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా ఫాజిల్



ఫాజిల్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న మల్‌రెడ్డి రంగారెడ్డి

**యాచారం, మే 1 ప్రభాతవార్త**
యాచారం మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన ఫాజిల్‌ను నియమిస్తూ సోమవారం మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యక్షుడిగా నియామకమైన ఫాజిల్ మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన శాయశక్తులా కృషి చేస్తానని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కృషి చేస్తానన్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి, యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మస్కు నర్సింహ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గౌరారం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవం స్వామివారి ఆరాధనం



ఆరాధాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**కొత్తూర్, మే 01, ప్రభాతవార్త :**
విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో జగద్గురు శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 330వ సంవత్సరం ఆరాధాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యెల్లారం శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. కొత్తూర్ మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 330వ సంవత్సరం ఆరాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యెల్లారం శేఖర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... గ్రామంలో స్వామివారి దేవాలయంలో ఉదయం స్వామివారిని గజారోహన పల్లకి సేవా ఊరేగింపులో చిన్న, పెద్ద, ఆడ, మగ తేడా లేకుండా ఆటలు, పాటలు నృత్యాలు భక్తి నామస్మరణల మధ్య స్వామివారిని అంగరంగ వైభవంగా ఉత్సవ మహోత్సవం నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం స్వామివారిని విశ్వకర్మలు గ్రామ పెద్దలు, ప్రజలు అందరూ స్వామివారిని వేదమంత్రోచ్ఛరణలతో విశ్వకర్మ సంఘం అధ్యక్షుల దంపతులిద్దరు సమక్షంలో ఘనంగా పూజా కార్యక్రమాలు జరిపారు. సంఘ సభ్యులు తల్లోజు హరికృష్ణ చారి అన్నదానం చేసి అన్నదాన ప్రభువుగా మంచిపేరు తెచ్చుకున్నారు. ఈకార్యక్రమంలో విశ్వకర్మ సంఘం కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొని భక్తి పారవశ్యంతో స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**- డాక్టర్ చిక్కుడు గుండాలు**



దెబ్బతిన్న పంటలను చూపుతున్న డాక్టర్ చిక్కుడు గుండాలు

**యాచారం, మే 1 ప్రభాతవార్త**
ఈదురుగాలులు, అకాల వర్షాలకు పంట దెబ్బతిని ఆర్థికంగా నష్టపోయిన రైతులను ప్రభుత వ్ం ఆదుకోవాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చిక్కుడు గుండాలు ప్రభుత్వాన్ని కోరారు. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో తన వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం రాత్రి కురిసిన వర్షాలకు దెబ్బతిన్న మామిడి, జామ, వంకాయ, టమాట, వరి పంటలు తీవ్రంగా నష్టపోయాయని, తనతో పాటు గ్రామానికి చెందిన పలువురికి చెందిన పంటలు తీవ్రంగా నష్టపోయాయన్నారు. అధికారులు స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకునే విధంగా కృషి చేయాలని కోరారు. సంబంధిత అధికారులు క్షేత్ర పర్యటన చేసి పంటలను పరిశీలించి విచారణ చేపట్టి రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## యాచారంలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎంపిపి, జడ్పీటీసి, వైస్ ఎంపిపి, తహసీల్దార్‌లు

**యాచారం, మే 1 ప్రభాతవార్త**
యాచారం మండల అభివృద్ధికి అధికారులు అన్ని విధాలుగా కృషి చేయాలని ఎంపిపి కొప్పు సుకన్యభాష పేర్కొన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద మండల పరిధిలోని పలు గ్రామాల్లోని 117 మంది లబ్దిదారులకు మంజూరైన చెక్కులను ఆమె లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ సక్రమంగా అందేలా అధికారులు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుచరిత, జడ్పీటీసి జంగమ్మ, వైస్ ఎంపిపి కొడవటికంటి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పలువురు అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు. కాగా ఎంపిపి, టిఆర్ ఎస్ నాయకుల మధ్య స్వల్ప ఘర్షణ తలెత్తింది. అధికారక కార్యక్రమంలో ఎంపిపి రాజకీయ విషయాలు మాట్లాడారంటూ టిఆర్ఎస్ నాయకులు, జడ్పీటీలు విమర్శలు చేశారు.

## కార్మిక చట్టాల అమలులో ప్రభుత్వాలు విఫలం

**- బుద్దుల జంగయ్య**

**కొందుర్గు, మే 1, (ప్రభాతవార్త) :**
కార్మిక చట్టాలను అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని బీకేఎంయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య ఆరోపించారు. సోమవారం మేడే సందర్భంగా ఆయన కొందుర్గులో సీపీఐ,సీఐటీయూసీ ఎర్ర జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు వెంకటేష్, చెన్నయ్య, నర్సింహ్మా, చెన్నయ్య, యామిని, సువర్ణ, రజియా, నాగమణి, అనంతయన, సురేష్‌రాజు, బాలమ్మ, అనిత సునీత, కృష్ణయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## దళితరత్న అవార్డుగ్రహీత వెంకటయ్యకు ఘన సన్మానం



దళితరత్న అవార్డు గ్రహీత వెంకటయ్యను సన్మానిస్తున్న నాయకులు

**పూడూరు, మే 1, ప్రభాతవార్త :**
సామాజిక సేవా కార్యక్రమాలు చేసినందుకు గుర్తింపుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన దళితరత్న అవార్డు గ్రహీత దేవనోనిగూడ వెంకటయ్యను సోమవారం పూడూరు మండలంలోని దేవనోనిగూడలో వివిధ గ్రామాల నాయకులు శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల సమాచార హక్కు చట్టం కన్వీనర్‌గా,ప్రజా సేవలో భాగంగా విద్యా,వైద్యం, సామాజిక రంగంలో ప్రజలను చైతన్య వంతులను చేసినందుకు గుర్తింపుగా ఈ అవార్డులకు గ్రామీణ ప్రాంతానికి చెందిన వెంకటయ్య ఎంపికవ్వడం సంతోషకరమన్నారు.ఈ సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా ఇలాగే కొనసాగంచాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉదాన్‌రావు బుచ్చన్న యాదవ్,వివిధ పార్టీల నాయకులు రామకృష్ణారెడ్డి, చిన్న నారాయణ,పెద్ద నారాయణ,దాసు,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాచారం పోలీస్ స్టేషన్‌లో మారిన ఫోన్ నెంబర్లు

**యాచారం, మే 1 ప్రభాతవార్త**
రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లలో ఉన్న సిబ్బంది ఫోన్ నెంబర్లను పోలీస్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మార్పు చేశారు. ఇందులో భాగంగా యాచారం పోలీస్ స్టేషన్‌లో సిఐ. ఎస్‌ఐల నెంబర్లు మారాయి. ఎస్‌హెచ్‌వో లింగయ్య, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌లు ప్రసాద్, వెంకటనారాయణ, శంకరయ్య, గోపాల్‌ల పోలీస్ స్టేషన్ మొబైల్ నెంబర్, పెట్రోలింగ్ నెంబర్లు మారాయి. సిఐ లింగ య్య 8712662363, ఎస్ఐ ప్రసాద్ 8712662657, వెంకటనారాయణ 871266 2377, గోపాల్ 8712662378, పీఎస్ మొబైల్ నెంబర్ 8712662657, పెట్రో లింగ్ మొబైల్ నెంబర్లు 8712662659, 8712662658 నూతన నెంబర్లు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

## పేద అమ్మాయి పెళ్లికి ఆర్థిక సహాయం

**షాద్‌నగర్, మే 1, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని చటాన్ పల్లి గ్రామానికి చెందిన నిరుపేద అమ్మాయి స్నేహ వివాహానికి సోమవారం వెంకన్నగూడ గ్రామ పంచాయితీ సర్పంచి లక్ష్మణ్‌నాయక్, తదితరుల కాలని రూ.25వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... తల్లిదండ్రులు అకాల మరణం చెందడంతో అక్క, తమ్ముడు ఇద్దరు అనాథలుగా మిగిలిపోయారని, యువతి స్నేహ పెళ్లి చేయడానికి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో వారికి తమ వంతు సహాయంగా ఈ ఆర్థిక సహాయం అందజేస్తున్నామని వారు తెలిపారు. అమ్మాయి పెళ్లికి దాతలు మరింత మంది ముందుకు రావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఆర్థిక సహాయం చేసిన వారిలో కొండన్నగూడ గ్రామ వార్డు సభ్యుడు కుమ్మరి నర్సింహ్మా, సీనియర్ నాయకుడు నాగి రాములు, పిచ్చకుంట్ల శ్రీశైలం, మేకల శ్రీను యాదవ్ తదితరులు ఉన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న నాయకులు.

# ఘనంగా కార్మిక దినోత్సవం


మున్సిపల్ కార్యాలయం ముందు జెండాను ఆవిష్కరిస్తున్న నేతలు


సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవం


పంచాయతీ కార్మికులను సన్మానిస్తున్న సర్పంచు సిద్రాల సులోచన

**తాండూరులో...**

**తాండూరు, మే 1, ప్రభాతవార్త :** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని తాండూరులో కార్మికులు, కార్మిక సంఘాల నేతలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం మే డేను పురస్కరించుకొని ఏఐటియుసి కార్మికసంఘం ఆధ్వర్యంలో జిల్లా కన్వీనర్ విజయలక్ష్మిపండిత్ నేతృత్వంలో సంబురాలు చేసుకున్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు, అదేవిదంగా మండల పరిధిలోని పెన్నా కర్మాగారం, సీసీఐ సిమెంట్ కర్మాగారం ముందు ఏఐటియూసీ కార్మిక సంఘం నాయకులు, కార్మికులతో కలిసి జిల్లా కన్వీనర్ విజయలక్ష్మిపండిత్ ఎర్ర జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మేడేను పురస్కరించుకొని ఎర్ర జెండా ఔనత్యాన్ని వివరించారు. కార్మికుల హక్కుల కోసం పోరాడిన వీరుల రక్తంతో తడిసి ఎర్ర జెండా పుట్టిందని, ప్రపంచ వ్యాప్తంగా కార్మికులందరు వారి త్యాగాలను మననం చేసుకుంటూ.. హక్కుల కోసం పోరాడేందుకు సంకల్ప దినంగా మేడేను ఘనంగా జరుపుకొంటున్నామని పేర్కొన్నారు. ఎఐటియుసీ ఎల్లప్పుడు కార్మికుల పక్షాన పోరాడుతుందని అన్నారు. అంకితభావంతో, చిత్తశుద్దితో కార్మికుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా జనరల్ సెక్రెటరీ రవీందర్, అధ్యక్షులు లక్ష్మణ్, వివిద కార్మిక సంఘం నాయకులు గోపాల్, అశోక్, దశరథ్, హేమంత్‌కుమార్, దస్తప్ప, వెంకటేష్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు భూపతి, వీరేశం, నర్సింలు, విజయలక్ష్మి, దేవి, ఆర్టీసి నాయకులు భాష, సీసీఐ ఎంప్లాయిస్ నాయకులు వంశి కుమార్, సునీల్, చౌదరి తదితరులు పాల్గొన్నారు.

**సిఐటియు ఆధ్వర్యంలో..**

**తాండూరు టౌన్ మే1,ప్రభాతవార్త :** మే డే స్పూర్తితో కార్మిక చట్టాల రక్షణ కోసం కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఉద్యోగ కార్మిక కర్షక ఐక్యంగా కార్మిక కర్షక రాజ్యం సమ సమాజం స్థాపన కోసం పోరాడాలని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. సోమవారం తాండూరు పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో మే డే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, తెలంగాణ జన సమితి కౌన్సిలర్ సోమశేఖర్ మాట్లాడుతూ..... త్యాగాలు చేసి సాధించుకున్నటువంటి ఆ హక్కును ప్రభుత్వాలు హరించడం కోసం ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. కార్మికులు, కర్షకులను కలిపి ఐక్యంగా రాబోయే కాలంలో మహా ఉద్యమాన్ని చేయాలని కార్మిక హక్కుల కోసం ఉద్యోగ భద్రత కోసం కనీస వేతనాల కోసం మరింత పోరాటాలు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ , భవన నిర్మాణ ,హమాలి ఆర్టిసీ కార్మికులు ,ఎస్సీ ఎస్టీ, బిసి మైనార్టీ హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తూరు చంద్రయ్య, సిఐటియు సిపిఎం నాయకులు శ్రీనివాస్, సుదర్శన్, గోపాల్, రాజు, రాములు, గ్రామపంచాయతీ కార్మికులు శాంతమ్మ, వెంకటమ్మ, వెంకట్, రాములు, జిలాని, లక్ష్మి, అంజిలప్ప, కార్మికులు ,తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైటప్

**యాలాల మండలంలో..**

**యాలాల మే 1,ప్రభాతవార్త :** సోమవారం యాలాల మండల కేంద్రంలో కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. యాలాల గ్రామ సర్పంచు సిద్రాల సులోచనా శ్రీనివాస్ భగవాన్ విశ్వకర్మ చిత్రపటానికి పూల వేశారు. అనంతరం సర్పంచు సిద్రాల సులోచన ఆధ్వర్యంలో పంచాయతీ పరిధిలో పని చేస్తున్న మల్టీ పర్పస్ కార్మికులను, పారిశుధ్య కార్మికులకు, పంచాయతీ సిబ్బందిని శాలువా, పూల మాలలతో ఘనంగా సన్మానించి కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులు అంకితబావంతో విధులు నిర్వర్తిస్తారని కొనియాడుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సిద్రాల శ్రీనివాస్, కార్యదర్శి అంజయ్య, ఉప సర్పంచు శ్రీనివాస్, వార్డు సభ్యులు, నాయకులు, గ్రామస్తులు, పంచాయతీ కార్మికులు, పాల్గొన్నారు.

**బొంరాస్‌పేట్ మండలంలో**

**బొంరాస్‌పేట్, మే1, ప్రభాతవార్త :** సిఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు బుస్స చంద్రయ్య అధ్వర్యంలో బొంరాస్‌పేట్ మండలకేంద్రంలోని భూలక్ష్మమ్మ చౌరస్తాలో జెండా ఎగురవేసి ఘనంగా మే డే వేడుకలను నిర్వహించారు. వారు మాట్లాడుతూ ...మే డే స్పూర్తితో కార్మిక చట్టాల రక్షణకోసం చర్యలు తీసుకోవాలన్నారు. అమెరికా దేశంలోని చికాగోనగరంలో జరిగిన పోరాటంలో పోలీస్‌లు అనేక మంది కార్మికులను కాల్చివేయడంతో అమరులైన వారి రక్తంతో తడిపిన గుడ్డలను ఎర్రజెండా మే డే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు కార్మికులకు 24 గంటలు పని ఉండేదని ఆ పోరాట ఫలితంగా నేడు పని గంటలు తగ్గించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు రాములు, వెంకటయ్య, నర్సమ్మ, అనంద్, పకీరప్ప, సాయిలు, రాజేందర్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

**కొడంగల్‌లో...**

**కొడంగల్, మే 1ప్రభాతవార్త :** మే డే కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని భవన నిర్మాణ కార్మికులు ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. మేడే సందర్భంగా సోమవారం భవన నిర్మాణ కార్మికులు పట్టణంలోని ప్రధాన రహదారి గుండా ర్యాలీ చేపట్టిన అనంతరం స్దానిక అంబేద్కర్ చౌరస్తాలో జెంధాను అవిష్కరించారు. అలాగే సీఐటీయూ జిల్లా ఉపాద్యక్షులు బుస్స చంద్రయ్య అద్వర్యంలో వివిధ రంగాల కారి ్మకులు అంబేద్కర్ చౌరస్తాలో జెంధాను అవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు మేడే స్పూర్తితో కార్మిక చట్టాల రక్షణ కోసం కనీస వేతనాలు రూ. 26వేలు అందిస్తు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో పోరాటాలు చేసి 8 గంటల పనిదినాన్ని సాధించుకున్న దినం దీని ఫలితంగా ప్రపంచ వ్యాప్తంగా కార్మికులందరూ మేడే పండుగ జరుపుకోవడం జరుగుతుందన్నారు.


మే డే వేడుకలలో పాల్గొన్న కార్మికులు.



కొడంగల్‌లో మేడే సందర్భంగా కార్మికుల ర్యాలీ

**శ్రమ దోపిడిపై పెను గర్జన మే డే**

**ః సీపీఐ నాయకులు సురేష్**

శ్రమ దోపిడిపై పెను గర్జన కార్మిక పోరాట దినం మే డే అని సీపీఐ నియోజకవర్గ నాయకులు గంటి సురేష్‌కుమార్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతు 1886లో చికాగో కార్మికులు తమ విలువైన నెత్తురును పారించి 8 గంటల పనిదినం సాధించారని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం కార్మికుడు దోపిడి రూపాలను కార్మిక వర్గం గుర్తించకుండా ఎక్కువ పని గంటలు తప్పనిసరి అని కార్మికుడే భావించేలా సామజిక స్దితిని, ఉద్యోగ అభద్రతను కల్పిస్తున్నారని అన్నారు. కార్మికుడి శ్రమనే కాదు, ప్రాణాలను కూడా కోల్పోయేలా ఉద్యోగ పరిస్దితులను సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం సీపీఐ పార్టీ నిరంతర పోరాటాలతో కార్మికులకు అండగా నిలుస్తున్నదని తెలిపారు.

## భూ క్రమబద్దీకరణతో పేదలకు లబ్ధి

**-చేవెళ్ల తహసీల్దార్ శ్రీనివాసులు**


జీఓ 58 కింద అబ్దిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేస్తున్న చేవెళ్ల తహసీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటి తహసీల్దార్ రాజశేఖర్

**చేవెళ్ళ మే 1, ప్రభాతవార్త**

జీఓ నంబర్ 58,59 కింది భూ క్రమబద్ధీకరణతో నిరుపేదలకు లబ్ది చెకురుతుందని చేవెళ్ల తహసీల్దార్ శ్రీనివాసులు అన్నారు. ప్రభుత్వం జీఓనంబర్ 58,59 కింద దరఖాస్తులు చేసుకున్న లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను సోమవారం చేవెళ్ల మండల రెవెన్యూ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల తహసీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ స్దలాలల్లో నిరుపేద ప్రజలు ఇళ్లు కట్టుకున్న స్దలంలపై వారికి హక్కులను కల్పిస్తుందన్నారు. గతంలో ధరఖాస్తులు చేసుకున్న లబ్దిదారులను ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. అ స్దలంపై ప్రభుత్వం పూర్తి స్దాయిలో యాజమాన్య హక్కులను కల్పించామన్నారు. ప్రభుత్వభూములల్లో ఎవరైన ఇండ్లను కట్టుకున్న వారు అభ్యంతరం లేకుండా ఉన్న భూముల నుక్రమబద్దీకణకు దరఖాస్తులు చేసుకుంటే ప్రభుత్వం మెలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ రాజశేఖర్, నాయకులు నారాయణదాస్ తదితరులు పాల్గొన్నారు..

## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**-చేగూరులో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన శ్రీశైలం**


చేగూరులో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నేత మంకాల శ్రీశైలం

**నందిగామ మే1,ప్రభాతవార్త :**

గ్రామీణ ప్రాంత యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని క్రీడాస్పూర్తిని ప్రదర్శించి ఆటల్లో నైపుణ్యాన్ని చాటాలని చేగూరు కాంగ్రెస్ సీనియర్ నేత మంకాల శ్రీశైలం సూచించారు. సోమవారం నందిగామ మండలం చేగూరులో చేగూరు జూనియర్స్ ప్రీమియర్ లీగ్ సీజన్ -3 క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్రీడలు దేహదారుఢ్యం పెరుగుదలతో పాటు శారీరక, మానసిక ఉల్లాసాన్నిస్తాయని చెప్పారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని ఓడిన వారు బాధపడకుండా క్రీడాస్పూర్తిని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. వేసవి కాలంపైగా మండుతున్న ఎండలను తట్టుకోవడం కోసం ఆరోగ్యం కోసం క్రీడాకారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్ ఆవుల శివ, మంగలి శ్రీను, వంశీ, మంచన్‌పల్లి శివ, స్పాన్సర్‌లుగా వ్యవహరిస్తున్నారు.

## సిఈఐఆర్‌తో మొబైల్ రికవరీ..

**-ఎస్సై సంతోష్ కుమార్**


రఫీక్ అహ్మద్‌కు మొబైల్ అందజేస్తున్న ఎస్ఐ సంతోష్ కుమార్

**ధారుర్ మే1,ప్రభాతవార్త :**

సెల్ ఫోన్ పోగొట్టుకుపోయిన, దొంగలించిన ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సీఈఐఆర్ ఫిర్యాదుతో పట్టుకోవచ్చని ఎస్ఐ సంతోష్ కుమార్ అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం మాట్లాడుతూ...ధారుర్ మండలానికి చెందిన మొహమ్మద్ రఫీక్ అహ్మద్ మార్చి 12న వికారాబాద్ నుండి ధారుర్ ఆటోలో వస్తుండగా ఫోన్ పడిపోయింది. కొంత దూరం వెళ్లాక ఫోన్ లేక పోవడం గమనించి ,పోలీస్ స్టేషన్‌ల్లో ఫిర్యాదు చేశారు. దీంతో సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా పోలీసులు ఫోన్ రికవరీ చేశారు. అనంతరం సోమవారం మొహమ్మద్ రఫీక్ అహ్మద్‌ను మొబైల్ అందజేశారు. ఈ సందర్భంగా ఫోన్ పోగొట్టుకున్న చోరీ అయినా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

## కంటి వెలుగును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి


మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి

**కీసర, మే1, ప్రభాతవార్తః**

కంటి వెలుగును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని విజయవంతం చేయాలని దమ్మాయిగూడ మున్సిపల్ వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో బాల్‌రెడ్డినగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ ఇతర కంటి సమస్యల అన్ని సేవలు ఉచితంగా అందిస్తారన్నారు. అవసరమున్న వారికి మందులు ఇస్తారన్నారు. తీవ్రమైన కంటి వ్యాధుల నివారణపై పౌరులకు అవగాహన కల్పిస్తారన్నారు. పేద, మద్య తరగతి ప్రజలకు కంటి పరీక్షలు 100 రోజుల పాటు నిర్వహించి మందులు, కంటి అద్దాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ స్వామి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ ప్రభు, డాక్టర్లు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.


మల్కాపూర్ గ్రామంలో బీరప్ప స్వామి నూతన గుడి నిర్మాణంలో భాగంగా సోమవారం నిర్వహించిన బోనాల్లో పాల్గొన్న మండల ఎంపిటిసి సంఘం ఎంపిటిసి సంఘం అధ్యక్షుడు, మల్కాపూర్ ఎంపిటిసి బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, మాల్కాపూర్ సర్పంచ్ శివారెడ్డి, నాయకులు అశోక్, వెంకటేష్ తదితరులు (చేవెళ్ల - ప్రభాతవార్త)

## పేదల కోసమే కంటి వెలుగు పథకం

**-సుష్మమహేందర్ రెడ్డి**



**శంషాబాద్ మే1,ప్రభాతవార్త :**

పేద ప్రజల కంటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడం కోసమే ప్రభుత్వం కంటి వెలుగు పథకాన్ని ప్రవేశపెట్టిందని శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మమహేందర్ రెడ్డి ,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులో సోమవారం కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ....బస్తీలలో అనేక మందికి కంటి సమస్యలు ఉన్నప్పటికి ఆసుపత్రికి వెళ్లే తీరిక వెసలుబాటు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని అలాంటి వారిని ప్రభుత్వం ఆదుకోవడం కోసమే కంటి వెలుగు పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. చిన్న చిన్న సమస్యలు మొదలుకొని శస్త్ర చికిత్స వరకు ఎలాంటి అవసరం ఉన్న ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి ఉచితంగా మందులను శాస్త్ర చికిత్సలను చేయిస్తుందని వివరించారు. కంటి వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు స్థానిక కౌన్సిలర్ నజియా అమ్జద్ ,మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ అస్లాం ఖాద్రి, మాజీ ఎంపిటిసి రఫీయోద్దీన్ ఖాదిరి పాల్గొన్నారు.

జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో

## గ్రామీణ క్రీడాకారులు ప్రతిభకనబర్చాలి

**-చేవెళ్ళ జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్టారెడ్డి**


దామరిగిడ్డ గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌కు ఎంపికైన క్రీడాకారులను అభినందిస్తున్న చేవెళ్ళ జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్టారెడ్డి, సర్పంచ్ వెంకటేశంగుప్తా

**చేవెళ్ళ మే 1, ప్రభాతవార్త**

జిల్లా స్దాయి వాలీబాల్ పోటీల్లో గ్రామీణ ప్రాంత క్రీడాకారులు ప్రతిభనుకనబరుచాలని చేవెళ్ళ జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్టారెడ్డి సూచించారు. సోమవారం చేవెళ్ల మండలం దామరిగిద్ద గ్రామంలో జిల్లా స్దాయిలో నిర్వహించిన వాలీబాల్ ఫైనల్ మ్యాచ్‌లో పాల్గోన్నారు. ఫైనల్‌కు ఎంపికైన క్రీడాకారులకు కరచాలనం చేశారు. ఈ సందర్బంగా చేవెళ్ళ జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్టారెడ్డి మాట్లాడుతూ తరచూ క్రీడలలు అడటం మూలంగా మానసీక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. యువత చదువులతో పాటు అటలకు కూడ ప్రాదాన్యతను ఇవ్వాలన్నారు. ప్రతి రోజు క్రీడలు అడటం మూలంగా అరోగ్యంగా ఉంటామన్నారు. క్రీడల్లో తరుచు పాల్గోనడం మూలంగా జీవితంలో మానసీక ఒత్తిడి తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దామనిగిద్ద సర్పంచ్ వెంకటేశంగుప్తా, సీనియర్ నాయకులు క్రిష్టారెడ్డి, దప్పరాజు, పోట్ట దయాకర్, ప్రతాప్‌రెడ్డి పాల్గోన్నారు.

**విద్యార్థులకు సమ్మర్ రీడింగ్ క్యాంపు ప్రారంభించిన డిఈఓ**

**బొంరాస్‌పేట్, మే1, ప్రభాతవార్త ః** వికారాబాద్ జిల్లా విద్యాధికారి రేణుకదేవి సమ్మర్ రీడింగ్ క్యాంపును ఎంపిపిఎస్ పాఠశాల నాగిరెడ్డిపల్లిలో ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు వేసవికాలం సెలవులలోవారు చదువుకున్న అక్షరాలు, సంఖ్యలు, గుణింతాలు మరచిపోకుండా ఉండేందుకు ఈ సమ్మర్ రీడింగ్ క్యాంపును జిల్లాలలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభించడం జరిగిందని వారు తెలిపారు .గ్రామాల్లో విద్యావంతులైన స్త్రీ, పురుషులుఎవరైన ఉంటే వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విద్యార్థులకు చదవడం, రాయడంతోపాటు పాఠ్యంశాలను బోధించాలని అన్నారు. వేసవికాలంలో విద్యార్తులు సెలవులతో ఆటపాటలకు మాత్రమే పరిమితం కాకుండా ప్రతిరోజుచదువుకునేందుకు, చిత్రలేఖనం, పాటలు, గుణింతాలకు ప్రధాన్యతను ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎం రవి, సర్పంచ్ హన్మంతు, ప్రధానోపాధ్యాయులు భూదేవి, ఉపాధ్యాయులు సత్యవతి, వాలంటీర్లు కుమారి, అనూష, విద్యార్థులుపాల్గోన్నారు.

# పోడు భూముల సమస్యలు పరిష్కరించాలి

**కుల్కచర్ల మే1, ప్రభాతవార్త;**

పోడు భూముల సమస్యలు పరిష్కరించాలని పిఎస్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఘనపురం రాఘవేందర్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని అనంతసాగర్ గ్రామంలో యువజన సంఘాలు, పోడు రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అనంతసాగర్ గ్రామం చుట్టూ అడవి సంతరించుకున్న గ్రామం, గ్రామంలోని రైతులు వందల సంవత్సరాలుగా భూములను సాగుచేసుకుంటూ జీవనోపాది పొందుతున్నారు ప్రభుత్వ ధరణి సమస్య వల్ల వారి జీవనం ప్రశ్నార్థకంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్థుతం ఫారెస్ట్ హద్దుల్లో పొలాలు సాగు చేసుకుంటున్న రైతులకు భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని తెలిపారు. గ్రామంలో మూడొంతులకు పైగా ప్రజలు కేవలం వ్యవసాయ ఆధారిత కుటుంబాలని తరాలుగా ఆ భూములనే నమ్ముకున్నారని వారికి అన్యాయం జరిగితే పిఎస్‌పిఎస్ తరుపున ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**పిఎస్‌పిఎస్ గ్రామ కమిటి ఎన్నిక**

పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి (పిఎస్‌పిఎస్) వ్యవస్థాక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ మండల అధ్యక్షుడు హరికృష్ణ ఆధ్వర్యంలో అనంతసాగర్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడుగా చల్లా రమేష్, ప్రదాన కార్యదర్శిగా ముసలి పవన్‌కుమార్, ఉపాధ్యక్షులుగా సిహెచ్ బి.శ్రీనివాసులు, కార్యదర్శులుగా ఇప్పపల్లి శ్రీనివాస్, శ్రీశైలం, కోవాదికారిగా రాంచంద్రయ్య, కార్యవర్గ సభ్యులుగా శివకుమార్, లాలు, వెంకటేష్, ఆంజనేయులు, కేశవులు, కృష్ణయ్య, అంజి, మల్లెష్, హారికృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా తల్లిలాంటి గ్రామ అభివృద్ధికి యువత తన వంతు సహకారం అందించాలని ఎదైనా సమస్య వచ్చినా పిఎస్‌పిఎస్ తరుపున వెంటనే ప్రభుత్వం అదికారుల దృష్టికి తెచ్చి పరిష్కారం దిశగా కృషి చేయాలని నూతన సభ్యులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ముకుంద, కేశవ్, రవికుమార్, బాలు ,యాదయ్య, బాలకృష్ణ, గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


నూతన గ్రామ అద్యక్షుడిని సన్మానిస్తున్న ఘనపురం రాఘవేందర్‌గౌడ్

## తాము ఈ స్థాయిలో ఉన్నామంటే అందుకు గురువులే కారణం

**-మాజీ సర్పంచ్ లొంక నర్సిములు**


పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

**పెద్దేముల్, మే 1, ప్రభాతవార్త:** తాము ఈ స్థాయిలో ఉన్నామంటే అందుకు ప్రధాన కారణం తమ గురువులేనని హన్మాపూర్ మాజీ సర్పంచ్, పూర్వ విద్యార్థి లొంక నర్సిములు అన్నారు. సోమవారం పెద్దేముల్ మండలం ఇందూరు జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి 2001=2002 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్బంగా లొంక నర్సిములు మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రుల తరువాత స్థానం విద్య భోధించే గురువులదేనని అన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే జీవితానికి మార్గము చూపించే మహోన్నతులు గురువులేనని అన్నారు. ఇప్పుడు తామందరం ఉన్నత స్థాయిలో ఉన్నామంటే అందుకు కారణం ఉపాధ్యాయులేనని అన్నారు. విద్యార్థి దశలో చేసే అల్లరి పనులకు, ఉపాధ్యాయులు వేసే దండనను గుర్తుచేసుకొని నవ్వులు పూయించారు. అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ మధురానుభూతులను ఒకరికొకరు పంచుకున్నారు. తమకు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారి ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బస్వరాజ్, మాధురి, శివలింగం, బస్వలింగం, నాగరాజు, కిరన్, ఆనందం, నర్సిములు, ఎల్లప్ప, రత్న, జడ్‌పిటిసి హెచ్‌ఎస్ ఇందేరు విద్యార్థులు సాయులు, రాములు, విజయకుమార్, దేవ్‌సింగ్ అయ్యుబ్, సుజాత, శిరీష, నవనీత, నరేష్‌గౌడ్, రమేష్, శేఖర్ నవీన్, నాగార్జున, శ్రీకాంత్, భీంలు, భాస్కర్, సంజీవ్‌కుమార్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ దుద్యాల్ మండల కమిటీ ఎన్నిక

**బొంరాస్‌పేట్, మే1, ప్రభాతవార్త ః** కొడంగల్ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జీ ఎ తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో దుద్యాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ నూతన కమిటీ ఎన్నిక నిర్వహించడం జరిగిందని నాయకులు తెలిపారు. నూతన కమిటీ మండలఅధ్యక్షులుగా అవుటి శేఖర్, వర్కింగ్‌ప్రెసిడెంట్‌గా సన్‌జీవ్‌రెడ్డి, గౌరవఅధ్యక్షులుగా పెంటయ్య, ఉపాధ్యక్షులుగా క్రృష్ణ, జనరల్‌సెక్రెటరీగా సీతారామ్‌నాయక్, రాములు, లాలప్ప, 21మందిని కార్యవర్గసభ్యులుగా రాములు, అంజిలయ్య, నజీర్, తిర్మలయ్య, హన్మంతు, నర్సిములు, మొగులయ్య, శివకుమార్ గౌడ్, చంద్రయ్య, కిష్టప్ప, శ్రీను, అనంతయ్య, రామునాయక్, హరిచందర్‌నాయక్, రాములునాయక్, రవినాయక్, చందర్‌నాయక్, రాంచందర్‌నాయక్‌లను ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొంరాస్‌పేట్ మండల మాజీ అధ్యక్షులు జయకృష్ణ, రాజేష్ రెడ్డి, సర్పంచ్ ఖాజా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్, వెంకటయ్య, రాంరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.


.నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్‌పార్టీ కమిటీ..

## సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి చిత్తశుద్ధి చాటుకున్న కెసిఆర్ : కౌన్సిలర్ చెన్నం అశోక్

**శంషాబాద్ మే1,ప్రభాతవార్త :**

భారతదేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర సచివాలయాన్ని సృష్టించి దానికి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సరికొత్త చరిత్ర సృష్టించారని శంషాబాద్ చిన్న గొల్లపల్లి కౌన్సిలర్ చెన్నం అశోక్ పేర్కొన్నారు. అందరూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు చెప్పుకొని ఓట్లు దాడుకోవడానికి ప్రయత్నాలు చేస్తుంటారని కాని తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ మాత్రం దళితుల ఆత్మ గౌరవం పెరిగే విధంగా రాష్ట్ర అత్యున్నత సచివాలయానికి బాబా సాహెబ్ పేరు పెట్టడం ఆయనకు మాత్రమే సాధ్యమైందని కొనియాడారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి దళితుల ఆత్మగౌరవాన్ని ఆకాశపు అంచులకు చేర్చాలని అన్నారు. దళితులకు దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టి గ్రామాలలో వారి జీవన విధానంలో ఎంతో మార్పులు తీసుకువస్తున్నారని దళితులు వారి కాలపై వాళ్లు నిలబడి స్వయం ఉపాది అవకాశాలు కల్పించుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలో ఎస్సీ, ఎస్టీలను మభ్యపెట్టి తమ ఓటు బ్యాంకు పెంచుకోవడానికి కుట్రలు పందుతున్నాయని అశోక్ ఆరోపించారు. బిజెపి నాయకులకు దళితుల మీద ప్రేమ ఉంటే నూతన పార్లమెంట్‌కు బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు.

## వేసవి పఠన శిబిరాన్ని ప్రారంభించిన డీఈఓ


సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ రేణుకాదేవి

**కొడంగల్, మే 1ప్రభాతవార్త**

వేసవి సెలవుల్లో విద్యార్దులు విద్యకు దూరం కాకుండా ఉండేందుకు ఉపాధ్యాయులు చక్కటి ప్రణాళికను సిద్దం చేశారు. అందుకు అనుగుణంగా ప్రణాళిక బద్దంగా వేసవిలో పఠన శిబిరాన్ని సోమవారం మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో జిల్లా విద్యాధికారి రేణుకాదేవి ప్రారంబించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు జిల్లాలో ఎక్కడా ఇలాంటి పఠన శిబిరం లేదన్నారు. అప్పాయిపల్లి గ్రామాని ్న ఆదర్శంగా తీసుకొని జిల్లా వ్యాప్తంగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. అప్పయిపల్లి వేసవి పఠన శిబిరంలో గ్రామంలో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మొత్తం 124 మంది విద్యార్దులు ఉన్నారు. విద్యార్దులకు అనుకులంగా ఉన్న సమయంలో విద్యను బోధించేందుకు 8 మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా ముందుకు రావడం హర్షణీయమన్నారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు మాత్రమే బోధన కొనసాగుతుంది. గత మూడు సంవత్సరాలుగా గ్రామంలో వేసవి పఠన బోధన జరుగుతుండడం సంతోషకరమన్నారు. అప్పాయిపల్లిలో వాలంటీర్లుగా పృధ్వీసింగ్, నాగప్ప, స్వప్న, స్వేత, భవానీ, గీతాఠాకూర్, మోహన్‌సింగ్‌లు బోధిస్తున్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి రవికుమార్, ఎంఈఓ రాంరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణుకుమార్, వీరేషం తదితరులు పాల్గొన్నారు.